ఆదివారం
15•3•2020
కరీంనగర్
• వెల. రూ. 8.00
• సంపుటి 9 • సంచిక 260
• పేజీలు : 12 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR | HYDERABAD | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD


WWW. NTNEWS.COM
/NTDAILYONLINE




# ప్రజల నమ్మకం పాలకుడి ధైర్యం

## చార్జీల పెంపు నిర్ణయానికి జనామోదం

## సేవల్లో నాణ్యతే ప్రధానం.. భారం మోసేందుకు సిద్ధం



ప్రత్యేక కథనం 8వ పేజీలో

### పరిపాలన రెండు రకాలు!

తాము చేయబోయేదాన్ని ధైర్యంగా, స్పష్టంగా, బాహాటంగా చెప్పకుండా, లీక్ చేసి, జనం నాడి తెలుసుకునే ఎత్తువేసి, ప్రజాభిప్రాయాన్ని అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నించి, అది సాధ్యం కాక, రాజకీయంగా బేజారైతమనుకుంటే జారి, పారిపోవటం!

రాష్ట్ర హితం కోసం తానిది చేయాలనుకుంటున్నట్టు సూటిగా, సుత్తి లేకుండా, ఉన్నదున్నట్టు, బాజాప్తాగా ప్రకటించి, ప్రజాహిత అంశాల్లో రాజకీయ లాభనష్టాల గురించి ఆలోచించబోమని పౌరులకు నివేదించడం, వారి సంపూర్ణ ఆమోదాన్ని, సహకారాన్ని పొందటం!

ఉమ్మడి రాష్ట్రంలో మనం మొదటి తరహా పరిపాలనను చూస్తే, తెలంగాణ రాష్ట్రంలో రెండో తరహా పరిపాలనను చూస్తున్నాం.



శనివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరికి కొవిడ్ - 19 థర్మల్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

# 31 వరకు మూత

విద్యాసంస్థలు • సినిమా హాళ్లు • బార్లు • పబ్బులు • క్లబ్‌లు • జిమ్‌లు
ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలు • స్విమ్మింగ్ పూల్స్ • జిమ్నాజియంలు
సభలు • ర్యాలీలు • జూ పార్కు • అమ్యూజ్‌మెంట్ పార్కులు • మ్యూజియంలు బంద్

## కరోనా కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు

- కరోనా వైరస్ నిరోధానికి ప్రాథమికంగా రూ.500 కోట్లు
- సిద్ధంగా 1341 ఐసొలేటెడ్ బెడ్లు.. 241 వెంటిలేటర్లు
- సోషల్ మీడియాలో ఎవరూ తప్పుడు ప్రచారంచేయొద్దు
- మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- వార్తలు, కథనాల్లో ఆరోగ్యశాఖ నివేదికనే ప్రసారంచేయాలి
- ప్రాంతాల పేర్లు ప్రస్తావించవద్దు.. భయోత్పాతాన్ని సృష్టించొద్దు
- ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు
- కరోనా మన దేశంలో పుట్టలేదు.. భయపడాల్సిన పరిస్థితుల్లేవు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రాష్ట్రంలో కరోనాతో భయంకరమైన పరిస్థితి ఏమీ లేదని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. ఈ వైరస్ గురించి ప్రజలు ఏ మాత్రం భయపడాల్సిన అవసరంలేదని స్పష్టంచేశారు. కానీ ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. శనివారం సాయంత్రం రాష్ట్ర మంత్రిమండలి సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ కరోనా వ్యాప్తి చెందకుండా చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉన్నదని.. ఇందుకోసం రెండుదశల కార్యక్రమాలను చేపట్టాలని క్యాబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. 15 రోజులు.. ఏడు రోజులవారీగా కార్యక్రమాలు నిర్ణయించామని తెలిపారు. ఇందులోభాగంగా మార్చి 31 వరకు అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. సినిమా హాళ్లు, బార్లు, పబ్‌లు, మెంబర్‌షిప్ క్లబ్‌లు మూసివేస్తున్నట్లు చెప్పారు. బహిరంగసభలు, సమావేశాలు, సదస్సులు, వర్క్‌షాప్‌లు, ఉత్సవాలు, ర్యాలీలు, ఎగ్జిబిషన్లు, ట్రేడ్ ఫెయిర్లు, సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతులివ్వబోమని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువులకు ఇబ్బంది కలుగకుండా మాల్స్, సూపర్‌మార్కెట్లను మూసివేయడంలేదన్నారు. విద్యాసంస్థలు మూసివేసినప్పటికీ బోర్డు పరీక్షలు యథాతథంగా జరుగుతాయని, సంక్షేమహాస్టళ్లలో వసతి సౌకర్యం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంలు, స్విమ్మింగ్‌పూల్స్, జిమ్‌లు, జిమ్నాజియంలు, జూపార్కు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, మ్యూజియంలను మూసివేస్తామన్నారు. ప్రజారవాణాకు ఇబ్బంది కలుగకుండా బస్సులు, రైళ్లు నడుస్తాయని.. వాటిలో నిరంతరం శానిటేషన్ పనులు చేపడ్తామని చెప్పారు. అన్ని క్రీడా పోటీలు రద్దుచేశామని చెప్పారు.

**పరీక్షలు యథాతథం**

మార్చి 31 వరకు రాష్ట్రంలోని అన్నిరకాల ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు మూసివేయాలని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ నిర్ణయం శనివారం

మిగతా 2వ పేజీలో



శనివారం రాత్రి ప్రగతిభవన్‌లో మంత్రివర్గ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో మంత్రి ఈటల రాజేందర్ కూడా ఉన్నారు.

ఫంక్షన్‌హాళ్లలో పెండ్లిళ్లకు నెలాఖరుదాకే అనుమతి
షాపింగ్ మాల్స్, ఆర్టీసీ, మెట్రో సర్వీసులు యథాతథం
పంతాలకు పోవద్దు.. జన సమ్మర్దానికి దూరంగా ఉండాలి
నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే అన్ని పరీక్షలు: సీఎం కేసీఆర్




## పెట్రోల్, డీజిల్‌పై భారీగా ఎక్సైజ్ సుంకం పెంపు

అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ..
ఆ లాభాన్ని తన ఖాతాలో వేసుకున్న కేంద్రం
లీటర్‌పై రూ. 3 పెంపుతో ఖజానాకు రూ.39వేల కోట్లు!
పరోక్షంగా వినియోగదారులకు మొండిచెయ్యి

5

## మొబైల్స్‌పై జీఎస్టీ మోత

12 నుంచి 18 శాతానికి పెరిగిన పన్ను
ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అమలు
మరింత పెరుగనున్న ఫోన్ల ధరలు

7


## జూన్ నుంచి రెండోవిడుత గొర్రెల పంపిణీ

విజయ డెయిరీ లాభాల బాట సీఎం కేసీఆర్ ఘనతే
680 వెటర్నరీ దవాఖానల్లో సౌకర్యాల కల్పన
శాసనసభలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

8

| చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.) | |
|---|---|
| ఫారం ధర | 20.00 |
| డ్రెస్డ్ | 61.00 |
| రిటైల్ లైవ్ | 42.00 |
| స్కిన్‌లెస్ | 69.00 |

| గుడ్ల ధరలు (వందకు) (రూ.) | |
|---|---|
| హైదరాబాద్ | 275.00 |
| రంగారెడ్డి | 275.00 |
| మెదక్ | 275.00 |
| కరీంనగర్ | 278.00 |
| వరంగల్ | 278.00 |
| డజన్ ధర | 54.00 |



# 31 వరకు మూత



శనివారం రాత్రి ప్రగతిభవన్‌లో మంత్రివర్గ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో మంత్రులు ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, సత్యవతి రాథోడ్

మొదటిపేజీ తరువాయి...

అర్ధరాత్రి నుంచే అమల్లోకి వస్తుందన్నారు. ఈ నిర్ణయాన్ని ఎవరు అధిగమించినా కఠినంగా వ్యవహరిస్తామని, ఆ విద్యాసంస్థ గుర్తింపు కూడా రద్దుచేస్తామని హెచ్చరించారు. వీటితో పాటు కోచింగ్‌సెంటర్లు, సమ్మర్‌క్యాంపులు మూసివేయాలని చెప్పారు. విద్యాసంస్థలను మూసివేసినప్పటికీ, ఇంటర్, పది తదితర బోర్డు పరీక్షలు, సెట్స్ పరీక్షలు షెడ్యూలు ప్రకారమే జరుగుతాయని, వీటికోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొంటారని తెలిపారు. సాంఘిక సంక్షేమ, మైనార్టీ గురుకులాల్లో పరీక్షలు రాసేవారు హాస్టళ్లలో ఉండవచ్చని.. పరీక్షలు పూర్తయ్యేవరకు వారికి వసతి ఉంటుందన్నారు. మిగిలినవాళ్లను ఇండ్లకు పంపిస్తారని చెప్పారు. హాస్టళ్లలో ఉండేవారికి ప్రత్యేక శానిటరీ ఏర్పాట్లుచేయాలన్నారు.

### అసత్య ప్రచారాలను సహించం

సోషల్‌మీడియాలో కొందరు అతిగాళ్లు ఇష్టారీతిన ప్రచారంచేస్తున్నారని, అలాంటివారిపై కఠినచర్యలు తీసుకొంటామని సీఎం హెచ్చరించారు. వారిని ఎవరూ ఏమీచేయలేరనుకొంటున్నారని, కానీ ఈసారి ప్రభుత్వమంటే ఏమిటో రుచిచూస్తారని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ప్రజల్లో భయోత్పాతం సృష్టించడం మంచిది కాదని స్పష్టంచేశారు.

### ఆరోగ్యశాఖ నిర్ధారిస్తేనే ప్రసారంచేయాలి

మీడియాలోకూడా కొందరు అతిగా ప్రచారంచేస్తున్నారని.. ఫలానా ప్రాంతాల్లో గుర్తించారని చెప్పడం మంచిపద్ధతి కాదని సీఎం కేసీఆర్ అన్నారు. ఇలాంటివారిపై కూడా నియంత్రణ పెడుతున్నామని చెప్పారు. ఆరోగ్యశాఖ నిర్ధారించిన నివేదికలను మాత్రమే ప్రసారంచేయాలని సూచించారు. మీడియా స్వేచ్ఛను తామేం హరించడంలేదని, కానీ ఆ పేరుతో ప్రజల్లో భయోత్పాతం సృష్టిస్తే కఠినచర్యలు తీసుకొనేందుకు వెనుకాడబోమన్నారు. ప్రభుత్వానికి ఆ అధికారాలు కూడా ఉంటాయన్నారు. ఇలాంటి సున్నితమైన సమయంలో ప్రభుత్వంచేసే విజ్ఞప్తిని ఆషామాషీగా తీసుకొంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ప్రజలకు ధైర్యం, అవగాహన కల్పించేలా ప్రసారాలు, ప్రచురణలు ఉండాలని సూచించారు.

### కరోనా మనదేశంలో పుట్టలేదు

కరోనా మనదేశంలో పుట్టిన వ్యాధే కాదని, చైనాలో పుట్టి.. అక్కడినుంచి వివిధ దేశాలకు పాకుతున్నదని సీఎం కేసీఆర్ తెలిపారు. తెలంగాణలో అస్సలు కరోనా లేదని పునరుద్ఘాటించారు. మొదట ఒక వ్యక్తికి వచ్చిందని, అతను వేరే దేశంనుంచి బెంగళూరు వచ్చి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు వచ్చాడని తెలిపారు. అతనికి చికిత్సచేసి డిశ్చార్జికూడా చేశామని చెప్పారు. శనివారం ఉదయం అనుమానిత కేసులు వస్తే చికిత్సచేస్తూ రిపోర్ట్‌ను పుణెకు పంపించామని, వారి నివేదికలు రావాల్సి ఉందని తెలిపారు. దేశంలో మొత్తం 83 మందికి కరోనా సోకినట్టుగా కేంద్రం తెలిపిందన్నారు. వీరందరూ విదేశాలనుంచి వచ్చినవారేనని, ఇందులో 66 మంది విదేశీ భారతీయులు, 17 మంది విదేశీయులున్నారని చెప్పారు. ఇందులో 10 మంది చికిత్స తర్వాత కోలుకోగా, ఇద్దరు చనిపోయారన్నారు. 130 కోట్ల మంది ఉన్న దేశంలో భయోత్పాతానికి గురికావాల్సిన అవసరంలేదని ప్రజలకు భరోసా కల్పించారు.

### దేనికైనా సిద్ధం

వైరస్ ఒక వ్యక్తి నుంచి చాలామందికి ప్రబలే ఆస్కారం ఉంటుందని, ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం కేసీఆర్ వివరించారు. జనసమ్మర్దం ఉన్న దగ్గరికి ప్రజలు పోవద్దని సూచించారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, ఢిల్లీ ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకొన్నాయని, కేంద్రం సూచనలు, సలహాలు అందిస్తున్నదని చెప్పారు. ఏ రకమైన పరిస్థితి ఉత్పన్నమైనప్పటికీ ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్యశాఖ సర్వసన్నద్ధంగా ఉన్నదని చెప్పారు. ప్రభుత్వం ప్రాథమికంగా రూ.500 కోట్లు మంజూరుచేసిందని తెలిపారు. ఈ నిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అందుబాటులో ఉంటాయని, ఎప్పుడు అవసరమైతే అప్పుడు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో 200 మంది ఆరోగ్యశాఖ సర్వైలెన్స్ ద్వారా స్క్రీనింగ్ చేస్తున్నారని సీఎం తెలిపారు. ఎఫెక్ట్ అయినవారిని క్వారంటైన్ చేసి, చికిత్స అందిస్తున్నారని వివరించారు. కరోనా వస్తేగిస్తే విదేశాల నుంచే వస్తుందని, అక్కడే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. 'మనకు పోర్ట్ బెడద లేదు. హైదరాబాద్‌లో మాత్రమే ఎయిర్‌పోర్ట్ ఉన్నది. సమస్య అంతా హైదరాబాద్, శివారు ప్రాంతాల్లోనే ఉంటుంది. గ్రామాల్లో ఉండదు. భయాందోళనలు అవసరం లేదు' అని సీఎం భరోసా ఇచ్చారు. కరోనా వస్తే చికిత్సచేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 1020 బెడ్స్‌తోపాటు 321 ఐసీయూ బెడ్‌లు సిద్ధంగా ఉంచామని తెలిపారు. 240 వెంటిలేటర్లు సిద్ధంగా ఉంచామని చెప్పారు. రాష్ట్రంలో క్వారంటైన్ చేయడానికి నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వైద్యారోగ్యశాఖ మంత్రి, శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, మున్సిపల్, అటవీ, పోలీసుశాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. వీరు ప్రతిరోజు రెండుసార్లు సమావేశమై పరిస్థితిని మంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదిస్తారని తెలిపారు.

### విమానాశ్రయంలోనే పరీక్షలు

ప్రపంచవ్యాప్తంగా వైరస్ ఉన్నదని ప్రచారంచేశారని, కానీ చైనా, ఇటలీ, ఇరాన్, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, దక్షిణ కొరియా దేశాల్లో మాత్రమే కరోనా ప్రభావం తీవ్రంగా ఉన్నదని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ దేశాల నుంచి వచ్చే విదేశీయుల వీసాలను భారత ప్రభుత్వం రద్దుచేసిందని చెప్పారు. మన దేశస్థులు తిరిగివస్తే వారిని 14 రోజులు క్వారంటైన్ ప్రాంతంలో పరిశీలన తర్వాతే బయటకు పంపిస్తున్నట్టు స్పష్టంచేశారు. అందుకే శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 200మంది నియంత్రణ అధికారులతో విదేశాల నుంచి వచ్చే ప్రతి ఒక్కరినీ పరీక్షిస్తున్నారన్నారు. కరోనా వైరస్ స్థానిక వ్యాధి కాదని, దీనివల్ల పెద్దగా ఇబ్బందేమీ లేదన్నారు. భారతప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు అన్ని ఎయిర్‌పోర్టుల్లోనూ పరీక్షలు జరుగుతున్నాయని, శంషాబాద్‌లోనూ అదేవిధంగా పరీక్షలు చేస్తున్నారని సీఎం తెలిపారు.

## లేని భయం కల్పించొద్దు

**గాంధీ** దవాఖానలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం కేసీఆర్ స్పష్టంచేశారు. 'ఆ వార్డు పేరే ఐసొలేషన్ వార్డు. ప్రత్యేకంగా ఉంటుంది. బెడ్స్ ఐసోలేటెడ్. వారికి వాడే వస్తువులను ఇతరులకు వాడరు. వైద్యులే వైద్యం చేస్తున్నారు. కొందరుఅనవసరంగా ప్రజల్లో భయోత్పాతం సృష్టిస్తున్నారు' అని సీఎం కేసీఆర్ అన్నారు. కేంద్రం నుంచి నిధులేమీ కోరలేదని, సంప్రదింపులు జరుపుతున్నామని, వైద్యం కోసం డబ్బులు పెట్టుకొనే సామర్థ్యం ఉన్నదని చెప్పారు. కేంద్రం నుంచి సాంకేతిక సహాయంతోపాటు, వారి సలహాలు, సూచనలు తీసుకొంటున్నామని తెలిపారు. వ్యాధి ప్రబలినప్పుడు కొన్ని వస్తువులు అవసరమవుతాయని, కానీ వ్యాధి ప్రబలలేదని చెప్పారు. అనవసరంగా ప్రజల్లో లేనిభయం కల్పించొద్దన్నారు. మాస్కులను అధికధరలకు అమ్మేవారిపై కఠినచర్యలు తీసుకొంటామని తెలిపారు. అనుమానం ఉంటేనే పరీక్షలు నిర్వహిస్తారని, అనంతరం దాని పూర్తిస్థాయి పరిశీలన కోసం పుణె పంపిస్తామని వివరించారు. అక్కడ నిర్ధారిస్తేనే కరోనా వచ్చినట్లు అని స్పష్టంచేశారు. మనదగ్గర కేవలం ఒకరికి మాత్రమే వచ్చిందని, ముగ్గురు అనుమానితులు ఉంటే ఒకరు దవాఖాన నుంచి డిశ్చార్జి అయ్యారని వెల్లడించారు. మరొకరికి మాత్రమే అనుమానంగా ఉన్నదన్నారు. ఈ వైరస్ కొద్ది రోజులు ఉంటుందని, ఆ రోజుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## 31 వరకే మ్యారేజిహాళ్లలో పెండ్లిళ్లు



**ఈ** నెలాఖరువరకు రాష్ట్రంలో మ్యారేజి హాళ్లలో ముందే నిర్ణయించిన పెండ్లిళ్లకు అనుమతిస్తామని.. 200 మంది లోపు బంధువులను పిలుచుకొని పెండ్లిళ్లు చేసుకోవచ్చని సూచించారు. అతికి పోకుండా తక్కువమందితో పెండ్లి చేసుకోవాలని హితవుచెప్పారు. ఏప్రిల్ ఒకటి నుంచి మ్యారేజి హాళ్లు బుక్ చేసుకోవద్దని చెప్పారు. ఈ మేరకు పోలీసులకు ఆదేశాలు జారీచేశామని.. ఎవరైనా అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకొంటామని స్పష్టంచేశారు. పబ్లిక్ మీటింగ్‌లు, ర్యాలీలు అన్ని బంద్‌చేశామని, ప్రభుత్వం ప్రకటించేవరకు ర్యాలీలు బంద్ చేయాల్సిందేనన్నారు. ఈ నెలాఖరువరకు పరిస్థితి చూసి, శ్రీరామనవమివరకు పరిస్థితిని అంచనా వేస్తామని తెలిపారు. దేవాలయాలు, చర్చిలు, ప్రార్థనా మందిరాలు శుభ్రంగానే ఉంటాయన్నారు.

## మాల్స్ తెరిచేఉంటాయి

**ప్రజలకు** నిత్యావసర సరుకుల కొనుగోలుకు ఇబ్బంది లేకుండా, సరుకుల కొరత రాకుండా సూపర్‌మార్కెట్లు, మాల్స్, షాపులేవీ మూసివేయటంలేదని సీఎం కేసీఆర్ తెలిపారు. అక్కడ కూడా ప్రజలు పెద్దగా గుమిగూడకుండా తొందరగా తమకు కావలసినవి కొనుక్కొని వెళ్లిపోతే మంచిదని సూచించారు. పరిస్థితులను అంచనా వేస్తూ నిర్ణయం తీసుకుంటామన్నారు. పంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, ప్రజలు కూడా ఉత్సవాలను దూరంగా ఉంటేనే మంచిదన్నారు. వారంరోజుల కోసం ప్రకటించిన నిబంధనలను.. వారం రోజుల తర్వాత ప్రధాన కార్యదర్శి, ఆరోగ్య శాఖ అధికారులు సమీక్షించి అప్పటి పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. అసెంబ్లీ నిర్ణయాల గురించి బయటకు చెప్పడం సబబు కాదని, దానిపై స్పీకర్‌తో చర్చించి చెప్తామన్నారు.

## రాజుగారి రాజ్యంలో గత్తర కథ



**కరోనాపై** చర్చ సందర్భంగా సీఎం కేసీఆర్ రాజుగారి రాజ్యంలో గత్తర కథను చెప్పారు. 'పూర్వం కలరాను గత్తర అనేటోళ్లు. ఓ రాజు గారి రాజ్యంలో గత్తర వచ్చింది. చానా చర్యలు తీసుకొన్నా తగ్గుతలేదు. గత్తరతోటి ఐదు మంది, పది మంది.. ఇరవై మంది.. ఇట్లా.. 50 మంది చనిపోతారు. దీనికి ఏం చేయాలా అని విచారిస్తే.. 'ఒక భూతవైద్యుడు ఉన్నాడు. ఆయన్ని పిలిపిస్తే ఈ మహమ్మారిని తరిమికొడ్తడు' అని ఒకాయన సలహా చెప్తడు. ఆ రాజు భూతవైద్యుడిని పిలిపిస్తారు. ఆ భూతవైద్యుడు ఊరి పొలిమేర వస్తుండగానే.. ఈ మహమ్మారి భయపడి పారిపోతుంటది. అప్పుడు ఆ భూతవైద్యుడు 'ఏమే అన్యాయంగా 50 మందిని సంపితివి కదా' అని ఆ మహమ్మారితో అంటడు. అప్పుడు ఆ మహమ్మారి.. 'లేదన్నా.. నేను ఇమాన్‌దారీగా చెప్తున్నా.. నేను చంపింది ఐదుగురినే. మిగిలిన 45 ఆ ధగడుకే సచ్చిపోయింండ్రు' అని చెప్పిందట. అంటే భయంతోనే ఎక్కువ మంది చనిపోయింండ్రు' అని సీఎం కేసీఆర్ చెప్పారు.

## అప్రమత్తంగా ఉన్నాం

**కరోనాను** ఎదుర్కొనేందుకు ముందుజాగ్రత్తగా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నదానిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టిందని సీఎం కేసీఆర్ తెలిపారు. ఇటలీ నుంచి వచ్చిన ఒక వ్యక్తికి కరోనా పాజిటివ్ ఉంటే.. అతడికి గాంధీ దవాఖానలో వైద్యంచేయించి, నయమైన తర్వాత ఇంటికి కూడా పంపించామని పేర్కొన్నారు. ఈ అంశంలో ఆరోగ్యశాఖ అధికారులు పూర్తి అప్రమత్తతతో ఉన్నారన్నారు. 11 రోజులనుంచి ఆరోగ్యశాఖ మంత్రి పూర్తిగా ఈ పనిలోనే ఉన్నారని.. కొన్ని సందర్భాల్లో తనకు కూడా అందుబాటులో ఉండటంలేదని చెప్పారు. తర్వాత ఎక్కడున్నారని అడిగితే ఫలానా చోట ఫలానా అంశంపై సమీక్షలో ఉన్నామని, ఫలానా జరుగుతున్నదని చెప్తున్నారని సీఎం తెలిపారు. 200 మంది ఆరోగ్యశాఖ సిబ్బంది 24 గంటలపాటు శంషాబాద్ విమానాశ్రయంలో పనిచేస్తున్నారని, విదేశాలనుంచి వచ్చినవారికి కరోనా లక్షణాలు ఉంటే వారిని ఇతరులతో కలిపి ఉంచకుండా ఐసొలేటెడ్ ప్రాంతాలను ఎంపికచేసి పెట్టామని వివరించారు. దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో 150 గదులు సిద్ధం చేయాలని అధికారులకు చెప్పామని, వికారాబాద్ హరిత టూరిజం గెస్ట్‌హౌస్‌లో 30 సూట్లు ఉన్నాయని.. వాటిని కూడా సిద్ధంగా పెట్టుకొన్నామని వెల్లడించారు. ఇట్లా అనేక చర్యలు తీసుకొంటున్నామని.. ఇవన్నీ చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలా? అని ప్రశ్నించారు. 'ప్రజల్లో భయోత్పాతాన్ని క్రియేట్‌చేయలేం కదా.. విషయం బ్రాడ్‌గా ప్రజలకు చెప్పాలనుకొని చెప్పినం. అలా చెప్పడం మా కర్తవ్యం' అని స్పష్టంచేశారు.

### లోకం పోకడ




ఏమనుకోకండి అన్నయ్యగారూ.. బయటినుంచి ఎవ్వరు వచ్చినా ఇలా చేశాకే ఇంట్లోకి రానిస్తున్నాం!

### ముహూర్తం

సూర్యోదయం: 6.23 గంటలకు

సూర్యాస్తమయం: 6.21 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, కృష్ణపక్షం సప్తమి సోమవారం తె.జా. 3.20 వరకు, తదుపరి అష్టమి, నక్షత్రం: అనురాధ ఉదయం 11.24 వరకు, తదుపరి జ్యేష్ఠ, అమృత ఘడియలు: లేవు, రాహుకాలం: సాయంత్రం 4.51 నుంచి 6.21 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.45 నుంచి 5.33 వరకు, వర్జ్యం: సాయంత్రం 4.56 నుంచి 6.33 వరకు.

# కరోనాతో ముప్పు లేదు

## పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం • దేశంలో చనిపోయింది ఇద్దరే • అన్ని రాష్ట్రాలు అప్రమత్తం

- విమానాశ్రయంలో 200 మంది వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశాం
- వైద్యారోగ్యశాఖ పనితీరు భేష్
- అనవసర భయాలకు లోనుకావద్దు
- ప్రభుత్వం అండగా ఉంటుంది
- కరోనాపై స్వల్ప వ్యవధి చర్చలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు
- దేశానికి పట్టిన అతిపెద్ద కరోనా.. కాంగ్రెస్‌పార్టీయేనని వ్యాఖ్య



రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్, సీఎస్ సోమేశ్‌కుమార్, ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు రాజీవ్‌శర్మ, డీజీపీ మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

కరోనా వైరస్‌వల్ల ఇప్పటికిప్పుడు మనకు ఎలాంటి ప్రమాదం లేదని, కానీ ముందుజాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత తమపై ఉన్నదని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. కరోనాను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. అవసరమైతే రూ.5వేల కోట్లు కేటాయించైనా సరే.. అన్ని చర్యలు తీసుకొంటామని స్పష్టంచేశారు. కరోనా అంశాన్ని అత్యంత ప్రాధాన్యాంశంగా తీసుకొంటామని చెప్పారు. హైదరాబాద్.. దేశంలోనే అతిపెద్ద నగరాల్లో ఒకటిగా ఉండటం, వందల సంఖ్యలో విమానాలు, రైళ్లు, వాహనాల ద్వారా నిత్యం పెద్ద సంఖ్యలో దేశవిదేశ ప్రయాణికులు వస్తుండటంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరమున్నదన్నారు. ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని స్పష్టంచేశారు. శనివారం శాసనసభలో కరోనా వైరస్‌పై స్వల్పకాలిక చర్చ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటనచేశారు. దేశంలో ఇప్పటివరకు 83 మందికి కరోనా సోకిందని, వీరిలో ఇద్దరు చనిపోయారని, గాంధీ దవాఖానలో ఒకరికి విజయవంతంగా చికిత్సచేసి ఇంటికి పంపామని తెలిపారు. తాజాగా మరొకరికి పాజిటివ్ వచ్చిందని, గాంధీ దవాఖానలో చికిత్స నడుస్తున్నదని తెలిపారు. మరో ఇద్దరికి కరోనా లక్షణాలుంటే, పరీక్షల నిమిత్తం పుణెకు శాంపిల్స్ పంపించినట్లు వెల్లడించారు. ఈ వైరస్ వల్ల దేశంలో ఇప్పటివరకు ఇద్దరుమాత్రమే చనిపోయారని గుర్తుచేశారు. చైనా, దక్షిణ కొరియా, ఇరాన్, ఇటలీ, ఫ్రాన్స్ జర్మనీ, స్పెయిన్ దేశాల నుంచి విదేశీ ప్రయాణికులకు కేంద్రం వీసాలు రద్దుచేసిందని, ఈ దేశాల నుంచి మనదేశాలవారే వస్తే వారిని విమానాశ్రయంలోనే 14 రోజులపాటు క్వారంటైన్ చేసి నెగెటివ్ అని తేలితేనే బయటకు పంపించాలని కేంద్రం సూచించినట్లు వెల్లడించారు.

### కాంగ్రెస్.. దేశానికి పట్టిన కరోనా

'**నేను** మొన్న సభలో మాట్లాడుతూ ఇది భయోత్పాతానికి గురికావాల్సిన అంశమేమీ కాదు. కొంత ఉష్ణోగ్రత దాటిన తర్వాత ఈ వైరస్ బతుకదు. దీనికి ప్రపంచవ్యాప్తంగా మందులేదు. మామూలు జ్వరానికి పారాసిటమాల్ వేసుకుంటే ఎలా పోతదో.. ఇది కూడా అట్లనే పోతది అని ఒక శాస్త్రవేత్త నాకు ఫోన్‌చేసి చెప్పిన విషయాన్ని నేను ఆన్‌రికార్డు సభలో చెప్పాను. దానిపైన విమర్శ చేసేందుకు భట్టి విక్రమార్క ఏదో ప్రయత్నంచేశారు. అసలు ఈ దేశానికి పట్టిన భయంకరమైన కరోనా.. కాంగ్రెస్‌పార్టీనే.. ఇప్పటికే దేశంలో కొన్నిచోట్ల ఇది వదిలింది. ఇంకకూడా వదులాల్సి ఉన్నది.'

### వందేండ్లకో రోగం

ప్రతి వందేండ్లకు ఒకసారి ఒక వైరస్ ప్రపంచాన్ని గడగడలాడిస్తుందని సీఎం చెప్పారు. చరిత్రలో ఇలాంటి ఉదంతాలు చాలా ఉన్నాయని తెలిపారు. 1890లో స్పానిష్ ఫ్లూ వల్ల ప్రపంచంలో 10, 12 కోట్ల మంది చనిపోయారని, భారత్‌లో కోటి 4లక్షల మంది చనిపోయినట్లు లెక్కలు ఉన్నాయని గుర్తుచేశారు. నాడు ముంబై డాక్‌యార్డ్ నుంచి ఈ వైరస్ దేశంలో విస్తరించిందని పేర్కొన్నారు.



'**ఈ** రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజల మంచికోసం.. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఏం చర్యలు తీసుకొంటే మంచి జరుగుతుందో అవి వందకు వంద శాతం తీసుకొంటాం. ప్రజలు అనవసరమైన భయాలకు లోనుకావద్దు. ప్రభుత్వం మీకు సంపూర్ణంగా అండదండగా ఉంటుంది. అన్ని చర్యలూ తీసుకొంటుంది. ప్రభుత్వం తరఫున నేను ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నా.. ఆరోగ్యశాఖతోపాటు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అన్ని జిల్లాల కలెక్టర్లు ఇచ్చే ఆదేశాలను ప్రజలంతా పాటించాలి. వ్యక్తిగత పరిశుభ్రతను ఎక్కువగా పాటించి.. కరోనా వ్యాధిబారిన పడకుండా ఉండాలని సలహా ఇస్తున్నా.'

- అసెంబ్లీలో సీఎం కేసీఆర్

### రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి

వైరస్ నియంత్రణకు కేంద్రంతోపాటు అన్ని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయని సీఎం కేసీఆర్ తెలిపారు. బెంగళూరులో మొత్తం షట్‌డౌన్ చేశారని, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చి ముందస్తుచర్యలు తీసుకొంటున్నారన్నారు. గుమిగూడి వేడుకలు చేసుకోవటంవంటివి చేయవద్దని కేంద్ర ప్రభుత్వం సూచించిందన్నారు. మహారాష్ట్ర, ముంబై, పుణె ఇండస్ట్రియల్ టౌన్ మొత్తం మూసివేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత మన ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో రద్దీ బాగా పెరిగిందన్నారు. హైదరాబాద్ మెట్రో ద్వారా ప్రతి రోజు 4లక్షల మంది ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. 2013-14లో 87 లక్షల మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు వస్తే, ప్రస్తుతం 2.30 కోట్ల మంది ప్రయాణికులు వస్తున్నట్లు చెప్పారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు నాడు 23 వేల మంది ప్రయాణికులు వస్తే, నేడు 57వేల మంది ప్రయాణికులు వస్తున్నారని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడక ముందు 200 విమానాలు వస్తే,. ఇప్పుడు 500 పైగా విమానాలు వస్తున్నట్లు చెప్పారు. తద్వారా హైదరాబాద్‌కు, రాష్ట్రానికి అంతర్జాతీయ అనుసంధానం పెరిగిందన్నారు. చాలాదేశాల నుంచి మనకు డైరెక్టుగా విమానాలు ఉన్నప్పటికీ ప్రధానంగా కరోనా బాధిత ప్రధాన దేశాల నుంచి మనకు నేరుగా విమానాలు లేకపోవడం అదృష్టమన్నారు. కరోనాకు సంబంధించి ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానించుకొంటూ చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు.

### ప్రతిదాన్నీ రాజకీయం చేయొద్దు

అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కరోనాను అరికట్టడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తుచర్యలు తీసుకోలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ చేసిన వ్యాఖ్యలను సీఎం తీవ్రంగా తప్పుబట్టారు. కొందరు వ్యక్తులు ప్రతి అంశాన్ని రాజకీయంచేయాలని చూస్తారని.. అది వారి ఖర్మకే వదిలేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమీచేయడంలేదని భట్టి విక్రమార్క దుర్మార్గమైన స్టేట్‌మెంట్ ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశాన్ని, రాష్ట్రాన్ని నడిపేవాళ్లు బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. 'ప్రజలను భయభ్రాంతులకు గురిచేయకుండా పనులు ఎట్ల చేయాల్నో అట్ల చేస్తరు. కేంద్ర ప్రభుత్వం కరోనాను అడ్డుకొనేందుకు చాలా తీవ్రంగా కృషిచేస్తున్నది. దాదాపు వంద రకాల చర్యలు తీసుకొన్నారు. సడన్‌గా అన్ని బంద్ చేయాలంటే.. దేశంలో ఎంత కన్‌ఫ్యూజన్ ఉంటది. ప్రజల్లో ఎంత ఆందోళన నెలకొంటుంది.. ప్రతిపక్షంలో కూర్చుని అడ్డం పొడుగు మాట్లాడొచ్చు.. నోరుంది కదా అని మాట్లాడటం కాదు. ఒక్కోచర్య దశలవారీగా చేయాల్సి ఉంటది' అని చెప్పారు.

### కెనడా ప్రధాని భార్యకూ కరోనా వచ్చింది

కెనడా ప్రధానమంత్రి భార్యకు కూడా కరోనా వచ్చిందని సీఎం కేసీఆర్ తెలిపారు. ప్రధాని భార్యకే వచ్చిందంటే దేశమంతా బెంబేలెత్తుతారని ఐదురోజుల వరకు ఈ విషయం బయటపెట్టలేదన్నారు. తర్వాత కెనడా ప్రధాని స్వయంగా ఆ విషయం వెల్లడించి తనను తాను క్వారంటైన్ చేసుకొంటున్నట్టు ప్రకటించారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నప్పుడు అనుసరించే విధానం అట్లా ఉంటుందని పేర్కొన్నారు. మనదగ్గర మాత్రం ప్రతిదీ రాజకీయమేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'కరోనా విషయంలో కూడా రాజకీయాలు చేయాలా? ఇంకా చాలా అంశాలున్నాయి. వాటిని చేసుకోవచ్చు? క్యాబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత అన్ని విషయాలు వెల్లడిస్తామని చెప్పినతర్వాత కూడా దీన్ని రాజకీయంచేస్తున్నారు. శవాల మీద పేలాలు ఏరుకొనేలాచేసే రాజకీయాలు సమాజానికి మంచిది కాదు. సమస్యను జటిలం చేసి, పబ్లిక్‌ను కన్‌ఫ్యూజ్‌చేసి ఆగమాగం చేయొద్దు. ఎవరో చిల్లర టీవీగాళ్లుచేసే ప్రచారాన్ని నమ్మొద్దు. ప్రజలను అనవసరంగా ఆందోళనపరచవద్దు. ప్రజలకు ధైర్యం చెప్దాం' అని కాంగ్రెస్‌పార్టీకి సీఎం హితవు చెప్పారు.

### చిత్తశుద్ధితో పనిచేస్తాం

కేంద్ర ప్రభుత్వంతోపాటు ఈ పార్టీ ప్రభుత్వం.. ఆ పార్టీ ప్రభుత్వం అన్నది తేడా లేకుండా అన్ని రాష్ట్రాలు కరోనా పట్ల అప్రమత్తంగానే ఉన్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. ' కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో ఇద్దరు చనిపోయింండ్రు కాబట్టి రాజస్థాన్ ప్రభుత్వాన్ని బద్నాం చేయలేం కదా.. దేశంలోని అన్ని ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాయి. చర్యలు తీసుకోవడం ఇప్పటికే ప్రారంభమైంది. అమెరికాలో ఎమర్జెన్సీ ప్రకటించే స్థాయిలో పరిస్థితి ఉన్నది. మన భారతదేశం అదృష్టవంతమైన దేశం. మనదగ్గర ఆ పరిస్థితులు లేవు. కరోనా అంశాన్ని రాజకీయం చేసుకోవడం ద్వారా కాంగ్రెస్‌పార్టీ పేరును కంపుచేసుకోవడం తప్ప.. వారికి వచ్చేదేమీ ఉండదు. అయినా కాంగ్రెస్‌ను పట్టించుకోవద్దని ప్రజలే మాకు అవకాశం ఇచ్చింండ్రు. అందుకే మేం వీళ్లను పట్టించుకోం. మేం మా కర్తవ్యాన్ని వందశాతం చిత్తశుద్ధితో చేస్తాం' అని సీఎం అన్నారు.

## మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



శనివారం తన జన్మదినం సందర్భంగా అసెంబ్లీలో సీఎం కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకుంటున్న శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- హైదరాబాద్, నమస్తే తెలంగాణ



స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపీ సంతోష్‌కుమార్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు ప్రశాంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ట్విట్టర్‌లో మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. - హైదరాబాద్, నమస్తే తెలంగాణ

# తగ్గిన విమాన ప్రయాణాలు

కరోనా నిరోధానికి విస్తృత చర్యలు

- విమానాశ్రయాల్లో 12 లక్షల మందికి వైరస్ స్క్రీనింగ్
- 'వింగ్స్ ఇండియా'కు రాష్ట్ర ప్రభుత్వం అద్భుత సహకారం
- కొత్త విమానాల కొనుగోలుకు పలు సంస్థలు సిద్ధం
- పౌరవిమానయాన శాఖ మంత్రి హర్దీప్‌సింగ్‌పూరి వెల్లడి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కరోనా వైరస్ ప్రభావంతో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య దాదాపు 20 శాతం మేరకు తగ్గిందని పౌరవిమానయానశాఖ మంత్రి హర్దీప్‌సింగ్‌పూరి వెల్లడించారు. కరోనా వ్యాప్తిని నిరోధించేందుకు విమానాశ్రయాల్లో అన్నిరకాల చర్యలు తీసుకొంటున్నామని, ఇప్పటివరకు 12 లక్షల మంది ప్రయాణికులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కరోనాను నిరోధించేందుకు భారత విమానాశ్రయాలు ఇతర దేశాల విమానాశ్రయాల కంటే అత్యుత్తమంగా కృషిచేస్తున్నాయన్నారు. 'వింగ్స్ ఇండియా-2020' కార్యక్రమంలో మూడోరోజైన శనివారం బేగంపేట విమానాశ్రయంలో జరిగిన మినిస్టీరియల్ ప్లీనరీలో హర్దీప్‌సింగ్‌పూరి మాట్లాడుతూ.. కరోనా సమస్య తాత్కాలికమేనని, దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య త్వరలోనే మళ్లీ పెరుగుతుందని భావిస్తున్నామని అన్నారు. కరోనా నేపథ్యంలో 'వింగ్స్ ఇండియా-2020'ను వాయిదావేయాలని సూచనలు వచ్చాయని, అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం అందించిన అద్భుత సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. 'వింగ్స్ ఇండియా-2020'లో 110 కంపెనీలు ప్రదర్శనలను ఏర్పాటుచేశాయని, 15 ఎయిర్‌క్రాఫ్ట్‌లు, 600 మంది ప్రతినిధులు పాల్గొన్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో 2,000కుపైగా విమానాల కొనుగోలుకు వివిధ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ముంబై, పుణె లాంటి ఆరు పెద్ద విమానాశ్రయాలను విస్తరించడం కుదరదని, వాటికి సమీపంలో కొత్త విమానాశ్రయాలను ఏర్పాటుచేయాల్సి ఉంటుందని హర్దీప్‌సింగ్‌పూరి చెప్పారు.





శనివారం బేగంపేట విమానాశ్రయంలో నిర్వహించిన ఎయిర్‌షోను తిలకిస్తున్న కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి హర్దీప్‌సింగ్‌పూరి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు

### మంత్రి కేటీఆర్‌పై ప్రశంసల జల్లు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్‌పూరి ప్రశంసల జల్లు కురిపించారు. కేటీఆర్‌ను యంగ్ అండ్ డైనమిక్ మినిస్టర్‌గా అభివర్ణించారు. నవభారత నిర్మాణానికి కేటీఆర్ ప్రతినిధిగా నిలుస్తారని కొనియాడారు. 'వింగ్స్ ఇండియా' నిర్వహణకు మంత్రి కేటీఆర్, ఆయన అధికారుల బృందం తమకు ఎంతగానో సహకరించిందన్నారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ.. ట్విట్టర్ ద్వారా కేంద్రమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## ద్వితీయశ్రేణి నగరాలకు విమాన సేవలు: కేటీఆర్

**దేశీయ** విమానయానరంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. రీజినల్ కనెక్టివిటీ స్కీం (ఆర్సీఎస్) కింద ద్వితీయశ్రేణి నగరాలకు విమానయాన సర్వీసులను విస్తరించాల్సిన అవసరం ఉన్నదని 'వింగ్స్ ఇండియా' మినిస్టీరియల్ ప్లీనరీలో కేటీఆర్ ఉద్ఘాటించారు. రానున్న రెండు దశాబ్దాల్లో 2,400 కొత్త విమానాలను కొనుగోలు చేసేందుకు వివిధ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఎమ్మార్వో కేంద్రాలకు జీఎస్టీని మినహాయించాలని కోరారు. హైదరాబాద్‌లోని జీఎంఆర్ విమానాయశ్రయంలో ఇటీవల ఎఫ్ఎస్‌టీసీ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. విమానయానరంగం ద్వారా పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తెలంగాణలో నైపుణ్యమున్న యువతను తీర్చిదిద్దేందుకు 'టాస్క్'ను ఏర్పాటుచేశామని మంత్రి కేటీఆర్ తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్‌పూరితో కలిసి మంత్రి కేటీఆర్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు సహా వివిధ విమానాశ్రయాలకు, విమానయాన సంస్థలకు స్వచ్ఛ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అరవింద్‌సింగ్, ఫిక్కీ సివిల్ ఏవియేషన్ విభాగం చైర్మన్ ఆనంద్‌స్టాన్లీ, పౌరవిమానయానశాఖ సంయుక్త కార్యదర్శి ఉషాపది తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్‌ను ప్రయోగించి పరిశీలిస్తున్న అపోలో దవాఖాన ప్రతినిధులు

## వైద్య రంగంలో డ్రోన్ల సేవలు

### డీజేఐతో తెలంగాణ ప్రభుత్వ ఒప్పందం

**వింగ్స్** ఇండియా-2020 సందర్భంగా పలు సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వైద్యరంగంలో డ్రోన్ల సేవలను వినియోగించుకొనేందుకు తెలంగాణ ప్రభుత్వం డీజేఐ ఏషియా సంస్థతో ఒప్పందాన్ని కుదుర్చుకొన్నది. ఈ తరహా డ్రోన్‌ను ఆపోలో హాస్పిటల్ బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో ప్రయోగాత్మకంగా పరీక్షించి చూసింది. ఈ ప్రక్రియను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్ వీక్షించారు. ప్రజలకు ఉత్తమ వైద్యసేవలందించేందుకు ఈ టెక్నాలజీ ఎంతో ఉపకరిస్తుందని, ఈ తరహా విధానానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ 'కృషి ఉడాన్' పథకం అమలులో భాగంగా రస్ అల్ ఖైమా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, జీఎమ్మార్, స్పైస్‌జెట్ మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. విమానయానరంగంలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఎయిర్‌బస్ సంస్థతో జీహెచ్ఐఏఎల్ ఎంవోయూను కుదుర్చుకొన్నది.

## సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు

### కరోనా నియంత్రణకు చేపడుతున్న చర్యలు అభినందనీయం

### సినిమా షూటింగ్ వాయిదా వేసుకొన్నా: చిరంజీవి



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కరోనా వ్యాప్తి నివారణకు తన వంతుగా తన సినిమా షూటింగ్‌ను వాయిదా వేస్తున్నట్టు ప్రముఖ నటుడు చిరంజీవి ప్రకటించారు. షూటింగ్‌లో పెద్ద సంఖ్యలో సాంకేతిక నిపుణులు పనిచేస్తారని, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సినిమా షూటింగ్‌ను 10 నుంచి 15రోజులపాటు వాయిదా వేయడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. కరోనా నియంత్రణ ఉద్యమంలో సినీరంగం కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కరోనాను ఎదుర్కొనేందుకు ప్రజల్లో ధైర్యాన్ని, నమ్మకాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్న తెలంగాణ సీఎం కేసీఆర్‌కు చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం కూడా ఉండాలని పేర్కొన్నారు.

**THE FEDERAL BANK LIMITED**
Regd. Office: Aluva, Kerala, India
ZONAL OFFICE : 1st Floor, Halcyon Complex, No.9, St. Mark's Road, Bangalore- 560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625.

BGRR/Pvt Sale/2019-20 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 13/03/2020

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 30-03-2020 as shown below.

Br: Ecil Cross Roads: Maark Arcade, Mahesh Nagar, Ecil Cross Road, Kapra-500 062, (Ph No. 040-27121527) :- 16026400007016.
Br: Hyderabad/Malakpet: Ground Floor, D no.16-11-20/6/6/1/1. Opp T V Tower, Gafoor Bagh, Hyderabad--500 036, (Ph no. 040 24540000):- 18266400008626.
Br: Hyderabad/Punjagutta: 6-3-456/C1 & C2, Ground Floor, Mgr Estates, Dwarakapuri Colony, Punjagutta- 500 082 (Ph No. 040- 23357575):- 14736400011238,14736400011246,14736400011253,14736400009810,14736400009901,14736400011378,14736400009703, 14736400009711,14736400006204,14736400007210,14736400010610,14736400007012,14736400006717,14736400008549, 14736400008630,14736400011147.
Br.Kukatpally: Ground Floor, G V Arcade,269 MIG Road No.3, 50 Ft Road, KPHB Colony, Kukatpally, Ranga Reddy District-500085 (Ph: 04023053075):- 15696400008783,15696400009153,15696400010151,15696400010169.
Br. L B Nagar: Plot No. 142/A, Sbh Colony, Venture 2, Near L B Nagar Ring Road, Lb Nagar, Hyderabad-500 074 (Ph : 04024037333):- 16726400007318,16726400007326.
Br: Secunderabad: Shop No. 7, Ground Floor, Legend Crystal Building, Penderghast Road', Near Paradise Circle, Secunderabad - 500 003 (Ph 040-27898208):- 13956400003610,13956400003586,13956400003834,13956400004279,13956400003958.
Br: Uppalkalan: NO. 2-3-16 & 17, MAIN ROAD, UPPAL, RANGAREDDY, HYDERABAD- 500 039 (Ph 040-27203599):- 15836400009569,15836400009312,15836400009361.

Bangalore 13-03-2020 Vice President & Zonal Head.

# లాకో మరీజొంకా దవా!

- ప్రకృతి అందాలకు నెలవుగా అనంతగిరి కొండలు
- ఒకప్పుడు ఇక్కడే క్షయ వ్యాధిగ్రస్థులకు సేవలు

**ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** వికారాబాద్ కా హవా.. లాకో మరీజొంకా దవా.. వికారాబాద్ గాలి లక్షల మంది రోగులకు ఔషధం లాంటిదని అనాదిగా ప్రచారంలో ఉన్నది. వికారాబాద్ పట్టణానికి సమీపంలోని అనంతగిరి అడవులు స్వచ్ఛమైన గాలికి, పచ్చని పర్యావరణానికి ప్రసిద్ధి. ఈ కొండల్లో ఎన్నో ఔషధ మొక్కలు ఉన్నాయి. రమణీయ వాతావరణంతో అలరారే ఈ ప్రాంతంలో క్వారంటైన్ కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేయడంతో తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. రాజధాని హైదరాబాద్‌కు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న అనంతగిరి కొండలు, గుట్టలు, లోయలు, పచ్చటి చెట్లతో పరుచుకొని ఉన్న ఈ అటవీ ప్రాంతాన్ని తెలంగాణ ఊటీగా కూడా పిలుచుకొంటారు. కరోనా వైరస్ వ్యాప్తిచెందుతున్న నేపథ్యంలో అనంతగిరి అటవీ ప్రాంతంలో క్వారంటైన్ కేంద్రం ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న ఏడు దేశాల నుంచి వచ్చిన వారిని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా అనంతగిరిలోని క్వారంటైన్ కేంద్రానికి తరలించనున్నారు. పరీక్షలు జరిపిన తర్వాత పాజిటివ్‌గా నివేదిక వచ్చినవారిని గాంధీ దవాఖానకు తరలించి చికిత్స ఇస్తారు. అనంతగిరి అడవులతోపాటు హైదరాబాద్ శివారులోని దూలపల్లి అటవీ అకాడమీలో అందుబాటులో ఉన్న ప్రత్యేక గదులను ఐసోలేషన్ వార్డులుగా వినియోగించేందుకు అధికారులు యోచిస్తున్నారు.



క్వారంటైన్ కేంద్రంగా మారిన అనంతగిరి అడవుల్లోని హరిత హోటల్

**హరిత హోటల్‌ను పరిశీలించిన డబ్ల్యూహెచ్‌వో బృందం**

హరిత హోటల్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి బృందం పరిశీలించి, అక్కడ చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేసింది.తాండూరులో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ కేంద్రాన్ని కూడా సందర్శించారు.

## యాదాద్రి సమాచారం

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని ఆదివారం ఉదయం 4 గంటలకు తెరుస్తారు.

- ఉదయం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు సుప్రభాతం
- ఉదయం 4.30 గంటలకు నుంచి 5 గంటలవరకు బాలభోగం
- ఉదయం 5 గంటల నుంచి 7.15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన
- ఉదయం 7.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు
- మధ్యాహ్నం 12 నుంచి 12.30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదిన.
- మధ్యాహ్నం 12.30 నుంచి 4.00 గంటల వరకు ఆలయం మూసివేత
- సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు
- రాత్రి 7.00 గంటల నుంచి రాత్రి 8.10 గంటల వరకు ఆరాధన, సహస్ర నామార్చనలు
- 8.15 గంటల నుంచి 9 గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు
- రాత్రి 9 నుంచి 9.30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత
- రాత్రి 9.30 నుంచి 10గంటల వరకు ద్వార బంధనం, ఆలయ మూసివేత.
- **గదులు:** కొండ కింద తులసీవనంలో 50 గదులు ఖాళీగా ఉన్నాయి.
- 24 గంటల కాలవ్యవధితో ఒక గదిని కేటాయిస్తారు. రూ.250 నుంచి రూ.1700 వరకు కిరాయ చెల్లించేవి ఖాళీగా ఉన్నాయి.
- వీఐపీల పర్యటనలు లేవు.

## టైం స్లాట్ ద్వారా శ్రీవారి దర్శనాలు

- కరోనా వ్యాప్తి నివారణకు టీటీడీ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కరోనా వైరస్ వ్యాప్తి నివారణ చర్యల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయాలు తీసుకొన్నది. భక్తులందరికీ టైంస్లాట్ టోకెన్ల ద్వారానే శ్రీవారి దర్శనానికి అనుమతించనున్నట్టు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గంటకు 4,500 మంది దర్శనం చేసుకొనేలా టైం స్లాట్ టోకెన్లు జారీచేస్తామన్నారు. మంగళవారం నుంచి భక్తులను కంపార్ట్‌మెంట్లలో కూర్చోనివ్వకుండా చర్యలు తీసుకొంటామని, ప్రతి ఒక్కరూ టోకెన్లు తీసుకొని, దర్శనానికి వెళ్లాలని చెప్పారు. తిరుమల వచ్చే భక్తులు తమ వెంట తప్పనిసరిగా గుర్తింపుకార్డులు తెచ్చుకోవాలని సూచించారు. కడప జిల్లా ఒంటిమిట్ట సీతారాముల కల్యాణాన్ని రద్దు చేయడంతోపాటు ముంబైలో తలపెట్టిన శ్రీవారి ఆలయ భూమిపూజను వాయిదావేస్తున్నట్టు తెలిపారు. కరోనా నివారణార్థం ఈ నెల 19వ తేదీ నుంచి శ్రీశ్రీనివాస శాంతి ఉత్సవసహిత ధన్వంతరి మహాయాగం నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

## ఇటలీ నుంచి వచ్చిన వ్యక్తికి కరోనా

- హైదరాబాద్‌లో రెండో పాజిటివ్ కేసు
- కోలుకొని ఇంటికిచేరిన మొదటివ్యక్తి
- గాంధీలో మరిన్ని కరోనా వార్డులు
- ఎయిర్‌పోర్టులో మరో రెండు స్క్రీనింగ్ పరికరాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** హైదరాబాద్‌లో కరోనా సోకిన మొదటి వ్యక్తి పూర్తిగా కోలుకొని ఇంటికి చేరగా, తాజాగా రెండో కేసు నమోదైంది. ఈ నెల 7న ఇటలీ నుంచి వచ్చిన వ్యక్తికి కొవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ అయినట్టు ఆరోగ్యశాఖ అధికారులు శనివారం ప్రకటించారు. వ్యాధి లక్షణాలున్న మరో ఇద్దరి రక్తనమూనాలను పుణెలోని పరిశోధన సంస్థకు పంపామని తెలిపారు. కరోనా వైరస్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో హైఅలర్ట్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం పలు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో ఐసొలేషన్ వార్డులను పెంచింది. దవాఖాన భవనంలోని 8వ అంతస్తులో ఉన్న నర్సింగ్ స్కూల్‌ను ఖాళీచేసి 150 పడకలతో కొత్త వార్డును ఏర్పాటు చేసినట్టు సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ తెలిపారు. విదేశాలనుంచి వచ్చే ప్రయాణికులను పరీక్షించేందుకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదనంగా మరో రెండు థర్మల్‌స్క్రీనింగ్‌లను ఏర్పాటు చేశారు. ఎయిర్‌పోర్టులో ఇంతవరకు 60,830 మందిని స్క్రీనింగ్ చేసినట్టు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ శనివారం విడుదలచేసిన బులెటిన్‌లో తెలిపింది. గాంధీ, ఫీవర్ దవాఖానల్లో 25 మంది ఐసొలేషన్ వార్డుల్లో ఉన్నారని తెలిపింది. ఆరోగ్యశాఖ సూచనమేరకు మరో 14 మంది వారి ఇండ్లోనే ఐసొలేషన్‌లో ఉన్నట్టు పేర్కొంది. గాంధీ దవాఖానలో శనివారం 14మందికి ప్రాథమిక వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయగా, వారి నివేదికలు రావాల్సి ఉంది. కరోనా అనుమానితులను దవాఖానలకు తరలించేందుకు తగిన సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేటు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచినట్టు ఆరోగ్యశాఖ తెలిపింది.

### బీబీనగర్ ఎయిమ్స్ సభ్యుడిగా బండా ప్రకాశ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** బీబీనగర్ ఎయిమ్స్ బోర్డు సభ్యుడిగా రాజ్యసభ సభ్యుడు బండా ప్రకాశ్ నియమితులయ్యారు. దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన ఎయిమ్స్‌లకు బోర్డు డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఈ వివరాలను రాజ్యసభ సెక్రటేరియట్ శనివారం వెల్లడించింది. బండా ప్రకాశ్ ప్రస్తుతం నేషనల్ ఎమ్మెస్ఎంఈ బోర్డు, లేబర్ కామర్స్, ఇండస్ట్రీ, ఓబీసీ కమిటీలలో సభ్యులుగా ఉన్నారు.



నమస్తే తెలంగాణ
కరీంనగర్
ఆదివారం 15 మార్చి 2020
WWW.NTNEWS.COM

# ఉన్నదున్నట్టు.. బాజాప్తాగా చెప్పి..

విశ్లేషణ



పీవీ శ్రీనివాసరావు

సీఎం కేసీఆర్ శుక్రవారం జరిగిన శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా పన్నుల పెంపుపై మాట్లాడారు. విజిటర్స్ లాంజ్‌లో కూర్చొని అప్పటిదాకా ముఖ్యమంత్రి ప్రసంగం విన్న మీడియా మిత్రులతో పాటు క్యాంటీన్‌లో చాయ్ తాగుతూ సీఎం స్పీచ్ మీద చర్చించుకుంటున్నాం.

ఇంతలో ఒక మిత్రుడు 'ఏమైనా కేసీఆర్ మొనగాడురా' అన్నాడు. మరో మిత్రుడు.. 'జనరల్‌గా పాలకులు తాము చేస్తున్న అభివృద్ధి గురించి, వారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి శాసనసభలో చెప్పుకుంటారు. పెంచే పన్నులను మాత్రం దొడ్డిదారిన అమలుచేస్తారు. కానీ కేసీఆర్ బాజాప్తాగా నిండుసభలోనే పన్నులు పెంచుతామని ప్రకటించాడు! అందుకే ఆయనను మొనగాడని అన్నాను' అని చెప్పుకొచ్చాడు. దాంతో చర్చంతా దాని చుట్టూనే తిరిగింది.

ఇంతలో మరో మిత్రుడు.. 'అవును ఆయన ఎప్పుడైనా కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడమే కాకుండా ఏదైనా ధైర్యంగా చెబుతాడు' అంటూ చెప్పుకొచ్చాడు. గతంలో కూడా మిషన్ భగీరథ పనుల గురించి మాట్లాడుతూ.. 'మేము చెప్పిన టైమ్‌కు నీళ్లు ఇవ్వలేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగం' అని శాసనసభలోనే ప్రకటించాడు కదా అని గుర్తుచేశాడు. ఔనంటూ మరో మిత్రుడు జోక్యం చేసుకొని 'తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో సోనియా కృషిని కూడా నిండు సభలోనే కేసీఆర్ కొనియాడార'ని గుర్తుచేశాడు. సహజంగా రాజకీయనాయకులు ఎదుటి పార్టీ నాయకులు ఎంత మంచిచేసినా ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉండరు. అందులో బహిరంగంగా అసలే ఒప్పుకోరు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించడమంటే జరుగని ముచ్చటే. అలాంటిది అటు శాసనమండలిలో, ఇటు శాసనసభలో కూడా సోనియా కృషిని ప్రశంసిస్తూ 'ఆన్ రికార్డు చెబుతా' అని అన్నాడంటే ఎన్ని గట్స్ ఉండాలి! అదేకాదు ఒకసారి శాసనసభలో 108 గురించి చర్చ జరిగితే కేసీఆర్ మాట్లాడుతూ.. 'ఇది అద్భుతంగా పనిచేస్తోంది' అని అంటూ 'ఈ ఘనత వైఎస్‌కే దక్కుతుంది' అని సభలో ఆయనను పొగిడిన విషయాన్ని కూడా గుర్తుచేశాడు.

తాను చెప్పదలుచుకున్నదీ, చేయదలుచుకున్నదీ ధైర్యంగా చేయడం కేసీఆర్ నైజం. అందుకే ఆయన– 'మేం మంచిని మంచి అంటాం.. చెడును చెడు అంటాం. మీకు ఆ ధైర్యం కూడా లేద'ని విపక్షాల వైఖరిని ఎత్తిచూపాడు. అలాగే రెవెన్యూ ఉద్యోగుల అవినీతి గురించైనా, ఆర్టీసీ కార్మికుల సమ్మె గురించి అయినా, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్ చట్టాల సవరణపై మాట్లాడినా ధైర్యంగా తాను చెప్పదలుచుకున్నది చెబుతాడు. ఎవరో ఏదో అనుకుంటారనో.. ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనో.. ఉద్యోగస్థుల్లో అసంతృప్తి పెరుగుతుందనో.. తమ పార్టీకి ఓట్లు పడవనో.. ఎన్నికల్లో ఓడిపోతామనో ఓట్‌బ్యాంక్ పాలిటిక్స్ కోణంలో ఆలోచించడు అన్నారు కొంత మంది మిత్రులు. 'అవును తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఆయన అలాగే మాట్లాడేవారు' అని చెప్పుకొచ్చారు.

పంచాయతీరాజ్ చట్టం, మున్సిపల్ చట్టాల సవరణల్లో ప్రజాప్రతినిధుల మీద ఎక్కువ బాధ్యతలు పెట్టడమే కాకుండా వారిని బాధ్యులను చేశాడు. తప్పు చేస్తే పదవులు పోయేలా చట్టం తెచ్చాడు. కలెక్టర్లకు విస్తృతాధికారాలు ఇవ్వడంపై విపక్షాలు వ్యతిరేకించగా.. సొంత పార్టీలోని కొందరు శాసనసభ్యులు కూడా అసంతృప్తిని వ్యక్తంచేయటం గమనార్హం. కానీ కేసీఆర్ అవేవీ పట్టించుకోలేదు. 'ప్రజలకు, రైతులకు రెవెన్యూశాఖ గుదిబండగా మారిందని శషభిషలు లేకుండా శాసనసభలోనే కేసీఆర్ చెప్పాడు. కొంతమంది రెవెన్యూ అధికారుల అవినీతి వ్యవహారాలను ధర్మగంట పేరుతో 'నమస్తే తెలంగాణ' పత్రికలో నెలలపాటు వరుస కథనాలు వచ్చేలా చూశాడు. ఇలా చేయాలంటే ఎంతో ధైర్యం ఉండాలిగా' అన్నాడు ఒక మిత్రుడు.

'తన ప్రభుత్వంలో తనకింద పనిచేసే ప్రభుత్వ ఉద్యోగుల అక్రమాలపై తన పత్రికలో కథనాలు రావడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు కదా' అన్నాడు మరో మిత్రుడు. 'ఉద్యోగస్థులు అలుగుతారనో సమ్మె చేస్తారనో భయపడలేదు. ప్రజల కోణంలో ఆలోచించాడు కాబట్టే కేసీఆర్ సక్సెసయ్యాడు. ఆయన స్టయిలే డిఫరెంట్‌గా ఉంటుంది. నచ్చిన విషయాలపై ఎంత స్పష్టంగా తన అభిప్రాయాన్ని చెబుతాడో, నచ్చని విషయాల పట్ల కూడా అంతే స్పష్టతతో ఉంటాడు. జీఎస్టీ, డీమానిటైజేషన్ విషయంలో మోదీ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ప్రకటించిన కేసీఆర్, అదే ఎన్సీఆర్, ఎన్పీఆర్, సీఏఏ విషయాల్లో అదేస్థాయిలో పూర్తి వ్యతిరేకతను ప్రదర్శించారు. మొహమాటానికో, కేంద్ర ప్రభుత్వంతో విభేదిస్తే నష్టమనో చూడకుండా మంచిని మంచి, చెడును చెడుగా చూసి ధైర్యంగా ప్రకటించడం ఆయనకే సాటి' అన్నాడు ఆ మిత్రుడు. 'పన్నులు పెంచాలంటే ధైర్యం ఉండాలి. ప్రజలను కన్విన్స్ చేసుకోగలిగే శక్తి ఉండాలి. తాను చెప్పింది ప్రజలు వింటారనే విశ్వాసం ఉండాలి. అది కేసీఆర్‌కు ఉన్నది. అందుకే సభలో పన్నులు పెంచుతామని ధైర్యంగా ప్రకటించాడంటూ.. నాడు తెలంగాణ ఉద్యమ సమయంలోనైనా నేడు పాలనలోనైనా మనకు అది కనపడతుంది. కేసీఆర్ ఉద్యమాన్ని చురుకుగా నడుపటం లేదు, తెలంగాణ రాదంటూ అనేకమంది అనేకరకాలుగా అనేకసార్లు ప్రజల్లో అపోహలు సృష్టించారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ప్రజల్లోకి వెళ్లి తాను చెప్పదలుచుకున్నది ధైర్యంగా స్పష్టంగా చెబితేచాలు ప్రజలు ఉవ్వెత్తున లేచి ఆయనతో వెన్నంటే ఉన్నారు' అన్నాడాయన.

ఇంతలో మరో మిత్రుడు జోక్యం చేసుకొని 'పాలనలో కూడా సీఎంగా కేసీఆర్ నిర్ణయాలకు ప్రజల మద్దతు ఉంది కాబట్టే రెండోసారి ఎక్కువ స్థానాల్లో గెలిపించారు' అన్నాడు. 'ప్రాజెక్టుల నిర్మాణంలో, విద్యుత్ కొనుగోలులో అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్షాలు గోల చేస్తే, శాసనసభలో ప్రాజెక్టుల రీ డిజైన్‌పై సుదీర్ఘ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కేసీఆర్ వారి ఆరోపణలకు చెక్ పెట్టాడ'ని గుర్తుచేశాడు.

> 'సౌకర్యాలు కల్పించి పన్నులు పెంచితే ప్రజలు దాన్ని స్వీకరిస్తారు. ఈ ధైర్యంతోనే కేసీఆర్ పన్నులు పెంచుతామని శాసనసభలో ప్రకటించి ఉంటాడు' అన్నాడు ఇంకో మీడియా మిత్రుడు. అక్కడే ఉన్న మరో మిత్రుడు.. 'ఏం సౌకర్యాలు పెరిగాయని పన్నులు పెంచుతున్నారని నువ్వు అనుకుంటున్నావు' అని ప్రశ్నించాడు. కోతల్లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం సౌకర్యం కాదా, తాగడానికి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీరు అందించడం సౌకర్యం కాదా, పొలాలకు సాగునీరు అందించడం రైతులకు అందిస్తున్న సౌకర్యం కాదా, పల్లె, పట్టణ ప్రగతి ద్వారా ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నది వాస్తవం కాదా.. రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన రహదారుల నిర్మాణం చేయడం ప్రజలకు అందుతున్న సౌకర్యమే కదా అంటూ.. అంతెందుకు కొత్తగా తెచ్చిన పంచాయితీరాజ్, మున్సిపల్ చట్టాల ద్వారా, అలాగే త్వరలో రాబోయే రెవెన్యూ చట్టం ద్వారా పారదర్శకపాలన అందించడంతో ప్రజలకు సుపరిపాలన అందుతుందనేది నిజం కాదా. అందుకే పన్నులు పెంచినా ప్రజలు స్వీకరిస్తారనే నమ్మకం నాకుందన్నాడు ఒక మిత్రుడు.

'అంతే కాదు ఆర్టీసీ సమ్మె సందర్భంగా విపక్షాలన్నీ కలిసి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూశాయి. కానీ హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి మీతోనే మేం ఉన్నామని కేసీఆర్‌కు ప్రజలు భరోసా ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో అదేస్థాయిలో ఆర్టీసీ కార్మికులను అక్కున చేర్చుకొని వరాలు ప్రకటించారు. సహజంగా గెలుపుతో ఎవరికైనా అహంకారం పెరుగుతుంది. కానీ కేసీఆర్‌కు మాత్రం కార్మికులపై ప్రేమ పెరిగింది' అన్నాడు ఆ మిత్రుడు. 'సౌకర్యాలు కల్పించి పన్నులు పెంచితే ప్రజలు దాన్ని స్వీకరిస్తారు. ఈ ధైర్యంతోనే కేసీఆర్ పన్నులు పెంచుతామని శాసనసభలో ప్రకటించి ఉంటాడు' అన్నాడు ఇంకో మీడియా మిత్రుడు. అక్కడే ఉన్న మరో మిత్రుడు.. 'ఏం సౌకర్యాలు పెరిగాయని పన్నులు పెంచుతున్నారని నువ్వు అనుకుంటున్నావు' అని ప్రశ్నించాడు. కోతల్లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం సౌకర్యం కాదా, తాగడానికి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీరు అందించడం సౌకర్యం కాదా, పొలాలకు సాగునీరు అందించడం రైతులకు అందిస్తున్న సౌకర్యం కాదా, పల్లె, పట్టణ ప్రగతి ద్వారా ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నది వాస్తవం కాదా.. రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన రహదారుల నిర్మాణం చేయడం ప్రజలకు అందుతున్న సౌకర్యమే కదా అంటూ.. అంతెందుకు కొత్తగా తెచ్చిన పంచాయితీరాజ్, మున్సిపల్ చట్టాల ద్వారా, అలాగే త్వరలో రాబోయే రెవెన్యూ చట్టం ద్వారా పారదర్శకపాలన అందించడంతో ప్రజలకు సుపరిపాలన అందుతుందనేది నిజం కాదా. అందుకే పన్నులు పెంచినా ప్రజలు స్వీకరిస్తారనే నమ్మకం నాకుందన్నాడు ఒక మిత్రుడు.

ఇంతలో మరో మిత్రుడు కేసీఆర్ తన ఉపన్యాసంలో లేవనెత్తిన ఒక అంశాన్ని గుర్తుచేశాడు. 'పన్నులు ఎగ్గొట్టేవారు , రెగ్యులర్‌గా చెల్లించేవారి గురించి కేసీఆర్ మాట్లాడుతూ – పేద, మధ్య తరగతి వర్గాల వారు క్రమం తప్పకుండా చెల్లిస్తారు. కానీ కొంతమంది మాత్రం అవినీతి అధికారులను అడ్డం పెట్టుకొని పన్నులు ఎగ్గొడుతుంటారనీ, భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నాడు. నిజానికి ఇది ఎంత వాస్తవమైందో రిపోర్టింగ్‌లో ఉన్న మనకందరికి తెలుసు' అన్నాడు. 'కొంతమంది దళారులు, ధనికులే ఇటువంటి పనులు చేస్తారని, ఈ విషయంలో కేసీఆర్ స్పష్టమైన వైఖరితో ఉండటం నిజంగా ఆయనకు హ్యాట్సాఫ్' అన్నాడు. 'అంతే కాదు దళిత, గిరిజనులపై పన్నుల భారం ఉండబోదని ప్రకటించడం కూడా మంచి పరిణామం' అన్నాడు. 'పన్ను ఎగవేతదారులను కట్టడి చేసి, ప్రజలకు సౌకర్యాలు పెంచి పన్నులు పెంచితే ప్రజలకు ఇబ్బందేమీ ఉండదనేది నా అభిప్రాయం' అన్నాడు. చర్చ జరుగుతుండగా అసెంబ్లీ బెల్లు మోగింది. సెషన్ స్టార్ట్ అవుతుందంటూ అందరూ లేచి వెళ్లారు.

# 'అక్వాకల్చర్'దే భవిష్యత్తు

తెలంగాణం



పిట్టల రవీందర్

మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అమల్లోకి వస్తున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే సంప్రదాయ విధానాలమీద ఆధారపడిన ఏ రంగమైనా మార్కెట్ పోటీని తట్టుకుంటుంది. నాలుగుకాలాల పాటు ఉనికిని కోల్పోకుండా నిలబడగలుగుతుంది. మానవాళికి ఆహారభద్రతను అందించడంతో పాటు, ఉపాధి అవకాశాలను కల్పించడంలోనూ, ఆరోగ్య పరిరక్షణలోనూ వ్యవసాయం తర్వాత అతి ప్రధానమైన పాత్రను పోషిస్తున్న మత్స్యరంగంలో అనేక పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయి. అనేక శతాబ్దాల కాలంగా మత్స్య ఉత్పత్తిలో సింహభాగాన్ని జోడించిన సముద్ర జలవనరుల నుంచి చేపల ఉత్పత్తి రోజురోజుకూ తగ్గిపోతున్నది. ఉపరితల జలవనరుల్లో చేపల ఉత్పత్తి శాతం నానాటికీ పెరుగుతున్నది. ఈ క్రమంలో మత్స్యపారిశ్రామిక రంగంలో అందుబాటులోకి వచ్చిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం మీద ఆధారపడిన 'అక్వాకల్చర్' రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నది. చేపల ఉత్పత్తిలో గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం చేపల ఉత్పత్తిలో సుమారు 65 శాతం ఉపరితల జలవనరుల నుంచి లభిస్తుండగా, అందులో సగభాగం వరకు 'అక్వా కల్చర్' నుంచి సమకూరుతున్నది. దీంతో రానున్నకాలంలో అక్వారంగం అభివృద్ధిని సులభంగానే అంచనా వేయవచ్చు. సముద్రతీరం లేని తెలంగాణ ఉపరితల జలవనరుల విస్తీర్ణంలో దేశంలో మూడవ స్థానంలో నిలిచి ఉన్న కారణంగా మన రాష్ట్రంలో 'అక్వాకల్చర్' రంగం అభివృద్ధికి భవిష్యత్తులో విస్తారమైన అవకాశాలున్నాయనడంలో అతిశయోక్తి లేదు.

ప్రపంచ చేపల ఉత్పత్తిలో చైనా తర్వాత భారతదేశం రెండవ స్థానంలో ఉన్నది. అయినా ప్రపంచ మత్స్య ఉత్పత్తుల్లో మన దేశం జోడిస్తున్నది కేవలం 6.5 శాతం మాత్రమే. మన రాష్ట్రంలోని విస్తారమైన ఉపరితల జలవనరులు మంచినీటి చేపలను పెంచడానికి 'అక్వాకల్చర్' పద్ధతుల్లో ఆధునిక విధానాలు అమలుపరిచేందుకు అనుకూలంగా ఉన్నాయి.

గత పాలకులు తెలంగాణ మత్స్యపారిశ్రామిక రంగం పట్ల బుద్ధిపూర్వకంగా అమలుపరిచిన నిర్లక్ష్య విధానాలు ఎంతో నష్టం చేశాయి. తెలంగాణలో కాకతీయుల కాలం నుంచి విస్తారంగా నిర్మించుకున్న సంప్రదాయక గొలుసుకట్టు చెరువులు, కుంటలు, నదులు, వాగులు, వంకలు చేపల ఉత్పత్తికి పెద్దగా పనికిరావనే కుట్రపూరిత ఆలోచనలను బలంగా నాటారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు లాంటి జలాశయాల్లో మత్స్య సంపదను అభివృద్ధి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మత్స్య రంగం మీద ఆధారపడిన కుటుంబాలను సంప్రదాయ జలవనరులకే పరిమితం చేసి అందుబాటులో ఉన్న భారీ జలాశయాలను బుద్ధిపూర్వక విస్మరణకు గురిచేశారు. ఫలితంగా తరతరాలుగా చేపల వేటను నమ్ముకొని జీవిస్తున్న లక్షలాది మత్స్యకార కుటుంబాలు బతుకుదెరువు కోసం అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాలను వెతుక్కున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత అనేక మౌలికమైన అంశాలమీద పూర్తి అవగాహన, సూక్ష్మ పరిశీలన కలిగిన సీఎం కేసీఆర్ మత్స్య సంపద పెంచేందుకు కృషిచేస్తున్నారు. కాళేశ్వరం లాంటి భారీ నీటి ప్రాజెక్టులతో ఆ జలవనరు ల ఆధారంగా చేపట్టవలసిన మత్స్యరంగ అభివృద్ధికి ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికతో ముందుకుపోతున్నారు. అందువల్ల రాష్ట్రంలో కొత్తగా వచ్చిన జలవనరుల్లో 'అక్వాకల్చర్' అభివృద్ధి 'టెక్నాలజీ'ని గురించి మత్స్యకారుల్లోనూ, ఔత్సాహికుల్లోనూ అవసరమైన అవగాహనను పెంపొందించేందుకు ప్రయత్నాలు జరుగాలి.


అక్వాకల్చర్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రధాన పాత్రను పోషిస్తుంది. ముఖ్యంగా నీటి విస్తీర్ణం, సాంద్రత, లోతు ఎక్కువ ఉండే జలాశయాలతో పాటుగా, భూమి ఉపరితలంపై కూడా కృత్రిమంగా నీటి సదుపాయాలను సమకూర్చుకొని అక్వాకల్చర్ విధానంలో చేపలను పెంచేందుకు అవకాశాలున్నాయి. భారీ పెట్టుబడులతో నిర్వహించే 'ఇన్ పాండ్ రేస్ వే సిస్టం' (ఐపీఆర్ ఎస్), 'రీ సర్క్యులేటరీ అక్వాకల్చర్ సిస్టం (ఆర్ఏఎస్‌రాస్)', 'ఫ్లోటింగ్ కేజ్ కల్చర్' లాంటి పద్ధతులతో పాటుగా తక్కువ పెట్టుబడితో నిర్వహించగలిగే 'బయో ఫ్లాక్ ఫిష్ ఫార్మింగ్'(బీఎఫ్‌టీ),'పెన్‌కల్చర్', 'రివరెన్ ఫిష్ ఫార్మింగ్' (ఆర్ఎఫ్ఎఫ్) లాంటి ఆధునిక విధానాలు కూడా అందుబాటులోకి వచ్చాయి.



ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన ఈ ఆధునిక 'అక్వాకల్చర్' పద్ధతులపై రాష్ట్రంలోనూ ప్రైవేట్‌సంస్థలతో పాటు, యువ పారిశ్రామికవేత్తలు, మత్స్యకారులు ఆసక్తిని కనబరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మత్స్యశాఖ ద్వారా ఈ ఆధునిక విధానాలను ప్రోత్సహించేందుకు అనేక పథకాలను అమలుపరుస్తున్నది. మత్స్యశాఖ 'సమీకృత మత్స్య అభివృద్ధి పథకం'ను సుమారు రూ.వెయ్యి కోట్ల నిధులతో అమలుపరుస్తున్నది. దీంతో మత్స్య పారిశ్రామికరంగంలో వేలాదిమంది యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.

> తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత అనేక మౌలికమైన అంశాలమీద పూర్తి అవగాహన, సూక్ష్మ పరిశీలన కలిగిన సీఎం కేసీఆర్ మత్స్య సంపద పెంచేందుకు కృషిచేస్తున్నారు. కాళేశ్వరం లాంటి భారీ నీటి ప్రాజెక్టులతో ఆ జలవనరుల ఆధారంగా చేపట్టవలసిన మత్స్యరంగ అభివృద్ధికి ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికతో ముందుకుపోతున్నారు. అందువల్ల రాష్ట్రంలో కొత్తగా వచ్చిన జలవనరుల్లో 'అక్వాకల్చర్' అభివృద్ధి 'టెక్నాలజీ'ని గురించి మత్స్యకారుల్లోనూ, ఔత్సాహికుల్లోనూ అవసరమైన అవగాహనను పెంపొందించేందుకు ప్రయత్నాలు జరుగాలి.

(వ్యాసకర్త: 'తెలంగాణ ఫిషరీస్ సొసైటీ' వ్యవస్థాపక అధ్యక్షులు)




ఈ ప్రతిపక్షాలకేమైంది! ఢిల్లీలో హింస చెలరేగిన ప్రాంతాలకు ఎన్ఎస్ఏను పంపారు కానీ హోంమంత్రి స్వయంగా ఎందుకు వెళ్లలేదని అడుగుతున్నాయి. ఆర్మీ చీఫ్ చొరబాటుదారులను అరికట్టడానికి సరిహద్దు దగ్గరికి ఎందుకు వెళ్లలేదు, సర్జికల్ స్ట్రయిక్ స్వయంగా ఎందుకు జరుపలేదని అడిగినట్టున్నది!

మీనాక్షి లేఖి




కరోనా మూలంగా మీడియా నుంచి కొన్ని మంచి వార్తలు వస్తున్నాయి. మానసిక అనారోగ్యాన్ని కలిగించే మత విద్వేషాలు, లక్ష్యశుద్ధి లేని ప్రభుత్వ ప్రచారానికి బదులు విషపూరితమైన టీవీ చానెల్స్ కూడా ప్రజారోగ్యం గురించి ప్రసారం చేయవలసి వస్తున్నది. కానీ, రేపు ఈ కరోనాలో కూడా వారికి మత కోణం కనిపించవచ్చు! చేతులు జోడించి నమస్కరించవలసిందే!

రాజ్‌దీప్ సర్దేశాయి



పేద దంపతులు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకుంటే, వారికి ఒక కుమారుడు మాత్రమే ఉన్నట్టయితే 60 వేల రూపాయలు, కుమార్తె మాత్రమే ఉంటే లక్ష రూపాయలు ప్రోత్సాహకం ఇవ్వాలని పార్లమెంటులో సూచించాను.

అభిషేక్ సింఘ్వీ



ఒక్కొక్కప్పుడు చరిత్ర పునరావృతమవుతూ ఉంటుంది. మాధవ్‌రావ్ సింధియా 1996 లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు, ఆ పార్టీ ఆయనను బహిష్కరించినట్టు ప్రకటించింది. ఆయన ప్రాంతీయ పార్టీ పెట్టుకొని, పోటీచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించారు. దీంతో ఆయన తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలని ఆ పార్టీ నాయకత్వం ఆహ్వానించింది.

వీర్ సంఘ్వీ

# ఫెడరల్ ఫ్రంట్ అవసరం

జాతీయం



డాక్టర్ కాలువ మల్లయ్య

రాజ్యాంగం అవతారికలో భారత దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ప్రకటించారు. వివిధ భాషలు, సంస్కృతులు, మతాలు, చారిత్రక భౌగోళిక పరిస్థితులున్న ఉపఖండం భారతదేశం. ప్రజలతో ఎన్నుకోబడిన పార్టీ, సభ్యులు దేశాన్ని, రాష్ట్రాలను పాలిస్తారు. ఏ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాల్సిందే. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కానీ, సంకీర్ణ ప్రభుత్వం కానీ ఫెడరల్ స్ఫూర్తిని కాపాడవలసిన అవసరమున్నది. ఫెడరల్ స్ఫూర్తిని కాపాడుతామంటే, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలపై సంపూర్ణాధికారాలను కలిగి ఉంటూనే కేంద్ర ప్రభుత్వంతోనూ సత్సంబంధా లు కలిగి ఉండాలి. బహుళ పార్టీ వ్యవస్థ ఉన్న దేశంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అధికారాలను గుర్తించి నిష్పాక్షికంగా ఉండాలి. పార్టీలు, భేదాలు ఎన్నికల సమయంలో మాత్రమే అని భావించాలి. ఎవరికివ్వాల్సిన వాటా వారికిచ్చినప్పు డే ఫెడరల్ స్ఫూర్తి కాపాడబడుతుంది. పన్ను రూపంలో ప్రతి రాష్ట్రం నుంచి కేంద్రానికి లక్షల కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో కేంద్రం ఏ రాష్ట్రానికివ్వాల్సిన వాటా ఇచ్చితీరాలి. జలవనరుల పంపకం విషయంలోనూ, కరువు కాటకాల సమయంలోనూ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ఏటా బడ్జెట్ కేటాయింపుల్లోనూ రాష్ట్రాలకు న్యాయంగా ఇవ్వాల్సిన వాటా ఇవ్వాల్సిందే. రాష్ట్రాల మధ్య తగాదాలు సంభవించినప్పు డు ఆయా రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా నిష్పాక్షిక పరిష్కారాలు చూపాలి. అదే సమయంలో రాష్ట్రాలు కేంద్ర సార్వభౌమత్వాన్ని అంగీకరించి తీరాలి.

కేంద్ర, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉన్నప్పుడే దేశాభివృద్ధి, రాష్ట్రాల అభివృద్ధి వేగవంతం అవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉండటమంటే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉండటం కాదు. బహుళపార్టీ వ్యవస్థలో అది సాధ్యం కాదు. అలా ఉండాలనుకోవడం ఫెడరల్ స్ఫూర్తికి, ప్రజాస్వామ్యస్ఫూర్తికి కూడా మంచిది కాదు. అలా ఉంటేనే రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులు ఇస్తామనడం సరైంది కాదు. ప్రజాసామ్య దేశంలో ప్రజలు ఆయా పార్టీలను బట్టి, నాయకులను బట్టి, స్థానిక, ప్రాంతీయ స్థితిగతులను బట్టి ప్రభుత్వాలను ఎన్నుకుంటారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీని ఎన్నుకోవాల్సిన అవసరమూ లేదు, ఎన్నుకోవద్దనీ లేదు. ప్రజలకు తమ ఇష్టమున్న పార్టీకి, వ్యక్తికి ఓటు వేసుకొని గెలిపించుకునే ప్రజాస్వామిక హక్కున్నది. ఆ పనినే భారతీయ ఓటర్లు చేస్తున్నారు. అందుకే కేంద్రంలో ఉన్న పార్టీ లేదా కూటమి మాత్రమే అన్ని రాష్ట్రాల్లోనూ అధికారంలోకి రావడం లేదు. ఇది ప్రజలు చూపుతున్న ఫెడరల్ స్ఫూర్తికి నిదర్శనం. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలే ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలిగిస్తున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ మిత్రపక్షాలు రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే ఒకవిధంగా, అలా లేని రాష్ట్రాల పట్ల మరో విధంగా ప్రవర్తిస్తున్నాయి. ఈ విషయాన్ని మొట్టమొదట గుర్తించిన నాయకుడు కేసీఆర్. నాలుగున్నర దశాబ్దాలపైగా రాజకీయాల్లో ఉన్న విశేష రాజకీయానుభవం కలిగిఉన్న కేసీఆర్ జాతీయపార్టీల్లో ఫెడరల్‌స్ఫూర్తి కొరవడటం వల్లనే ఫెడరల్ ఫ్రంట్ అవసరాన్ని గుర్తించాడు. గత పార్లమెంటు ఎన్నికల ముందు ఆ విషయాన్ని ముందుకుతెచ్చినా ఫ్రంట్ ఏర్పడటానికి ఆ సమయం సరిపోలేదు.

జాతీయపార్టీలలో ఫెడరల్ స్ఫూర్తి కరువవడం వల్ల రాష్ట్రాలను గుర్తించలేదు. అందువల్లనే అనేక ప్రాంతీయ పార్టీలు రావాల్సిన అవసరం ఏర్పడింది. తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, వెస్ట్ బెంగాల్, ఒడిషా లాంటి రాష్ట్రాల్లో జాతీయపార్టీలు నామమాత్రంగానే మిగిలాయి. దేశంలో మహా నగరాలై న హైదరాబాద్, కలకత్తా, ఢిల్లీ, చెన్నై, ముంబైలలో జాతీయపార్టీల చిరునామాలు గల్లంతయ్యే స్థితి వచ్చింది. తెలంగాణలో కేసీఆర్ ఒంటిచేత్తో అన్ని జాతీయపార్టీలను మట్టికరిపించారు. ఇది ఆయా పార్టీల స్వయంకృతం. ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలిగించడం వల్ల కలిగిన ప్రజా వ్యతిరేకత వల్లనే, కేసీఆర్ లాంటి నాయకుడిపై అపార నమ్మకం ఉండటం వల్లనే టీఆర్‌ఎస్ విజయాల బాటపట్టింది. రాష్ట్రాల ప్రయోజనాలు తద్వారా దేశ ప్రయోజనాలు కాపాడబడాలంటే దేశానికి కేసీఆర్ కోరుకుంటున్న ఫెడరల్‌ఫ్రంట్ ఆవశ్యకత ఉన్నది.

గత ఆరేండ్ల బీజేపీ పాలన చూసిన తర్వాత ఈ అవసరం మరింత పెరిగిందన్నది వాస్తవం. ఆ ఫెడరల్ ఫ్రంట్ కేసీఆర్ లాంటి సమర్థుడైన నాయకుడి వల్లే సాధ్యమవుతుంది. కేంద్ర సార్వభౌమత్వాన్ని గౌరవిస్తూనే ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీని, స్వయంపాలనను గుర్తించడం ఫెడరల్ ఫ్రంట్ ముఖ్యోద్దేశ్యం. ఈ ఫ్రంట్ ప్రాంతీయపార్టీల కలయికతో బలమైన ఫ్రంట్‌గా ఏర్పడి, ఫెడరల్ స్వభావం ఉన్న పార్టీలన్నింటినీ కలుపుకుంటుంది. అలా అందర్నీ కలుపగల నేర్పు, సైద్ధాంతిక బలమున్న నాయకుడు కేసీఆర్ ఒక్కడే.

దక్షిణాది పార్టీల నాయకులు వైఎస్ జగన్, స్టాలిన్, కుమారస్వామి, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే, నవీన్ పట్నాయక్, మమతా బెనర్జీ, ఉత్తరభారతంలో అఖిలేష్ యాదవ్, కేజ్రీవాల్, నితీశ్‌కుమార్, మాయావతి, శరద్ యాదవ్ లాంటి వారితో కేసీఆర్ సత్సంబంధాలు కలిగి ఉన్నారు. ఎం.ఐ.ఎం.లాంటి పార్టీలతోనూ, ఏ ఇతర ప్రాంతీయ పార్టీలతోనూ శతృత్వం లేదు. దూరదృష్టితో ఏడాది కిందటే ఫెడరల్ ఫ్రంట్ కావాలన్న కేసీఆర్ ఇప్పుడా ఫ్రంట్‌ను బలోపేతం చేయగల స్థాయిలో ఉన్నారు. కేసీఆర్ వేసిన పునాది, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడిన పద్ధతి రాష్ట్రంలో అతని నాయకత్వాన్ని శాశ్వతం చేశాయి. ఇప్పుడు జాతీయ రాజకీయాలను ప్రభావితం చేయగల సమయం, అవసరం కేసీఆర్‌కు ఉన్నది. దేశంలో మొదటి స్థానంలో నిలబెట్టిన కేసీఆర్ పాలనపై రాష్ట్రంలోనే కాదు, దేశంలోనూ మంచి పేరున్నది. ఇది జాతీయ రాజకీయాల్లో రాణించడానికెంతో ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌కు గత మూడు, నాలుగేండ్లుగా తరలివస్తున్న జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు కేసీఆర్ ప్రతిష్ఠను మరింతగా పెంచాయి. కుల, మత, భాష, ప్రాంతీయతల కు, పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకపోగల నేర్పు, ఓర్పు కేసీఆర్‌కు ఉన్నాయని గత ఆరేండ్ల పాలన రుజువుచేసింది.



> జాతీయపార్టీలు కేంద్రంలో అధికారంలో ఉంటూ రాష్ట్రాలన్నింటినీ ఒకేలాగా చూడటం లేదు. ప్రాంతీయ పార్టీలు రావాల్సిన అవసరాన్ని గమనించకుండా, విశ్లేషించుకోకుండా తమ పాలనలో లేని రాష్ట్రాలపై వివక్ష చూపుతున్నాయి. కొన్నిసార్లయితే రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేస్తున్నాయి. కేంద్రంలో ఉన్న పార్టీని సమర్థించే వారిని రాష్ట్రాల్లో గవర్నర్లుగా నియమించి ఇబ్బందులు పెడుతున్నాయి. ఈ నేపథ్యం లో ఫెడరల్ ఫ్రంట్‌కు అధ్యక్షత వహించగల సామర్థ్యం ఉన్న నాయకుడిగా కేసీఆర్ ఫ్రంట్ సారథ్యం వహించడమే మంచిది.

జాతీయపార్టీలు కేంద్రంలో అధికారంలో ఉంటూ రాష్ట్రాలన్నింటినీ ఒకేలాగా చూడటం లేదు. ప్రాంతీయ పార్టీలు రావాల్సిన అవసరాన్ని గమనించకుండా, విశ్లేషించుకోకుండా తమ పాలనలో లేని రాష్ట్రాలపై వివక్ష చూపుతున్నాయి. కొన్నిసార్లయితే రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేస్తున్నాయి. కేంద్రంలో ఉన్న పార్టీని సమర్థించే వారిని రాష్ట్రాల్లో గవర్నర్లుగా నియమించి ఇబ్బందులు పెడుతున్నాయి. ఈ నేపథ్యం లో ఫెడరల్ ఫ్రంట్‌కు అధ్యక్షత వహించగల సామర్థ్యం ఉన్న నాయకుడిగా కేసీఆర్ ఫ్రంట్ సారథ్యం వహించడమే మంచిది.


జాతీయపార్టీలు మత మైనారిటీలను ఓటర్లుగా మాత్రమే చూస్తున్నాయి. దక్షిణాదిపై కేంద్రపార్టీల వివక్ష ఆధిపత్యం కొనసాగుతున్నది. దక్షిణాదికి రావలసిన నిధుల విషయంలోనూ అంతే. ఈయేడు కేంద్రం రూపొందించిన బడ్జెట్ చూసినా, ఇదివరకటి బడ్జెట్‌లను చూసినా కేంద్రం చూపుతున్న వివక్ష అర్థమవుతుంది. రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చడంలోనూ ఈ వివక్ష స్పష్టంగా కనపడుతున్నది. ఎస్సీ వర్గీకరణ విషయంలోనూ, ముస్లింల రిజర్వేషన్ల విషయంలోనూ కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపినా కేంద్రం వాటిని పెండింగ్‌లోనే ఉంచింది.

కేంద్రంలో హిందీ రాష్ట్రాలకు ఉన్న ప్రాధాన్యం దక్షిణాది రాష్ట్రాలకు లేదు. ఈ నేపథ్యంలో కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ ద్వారా జాతీయ రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషించాలి.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.

## వ్యాధి తీవ్రత పిల్లల్లో తక్కువే!

**మెల్‌బోర్న్:** కరోనా వైరస్ సోకినవారిలో పెద్దల కంటే పిల్లల్లో ఆ వైరస్ లక్షణాలు, వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటున్నట్టు వివిధ అధ్యయనాలపై జరిపిన సమీక్షలో తేలింది. ఇండ్లలో కరోనా ఇన్ఫెక్షన్‌కు గురైనవారిలో పెద్దల కంటే చిన్నారుల్లో ముందుగా లక్షణాలు కనిపిస్తున్నట్టు ఈ సమీక్షలో వెల్లడైంది. పెద్దల మాదిరిగానే చిన్నపిల్లలు కూడా ఈ వైరస్‌తో ఇన్ఫెక్షన్‌కు గురవుతారని, కానీ చిన్నారుల్లో ఆ వ్యాధి లక్షణాలు ముదిరే అవకాశాలు గానీ లేదా వారు అస్వస్థతకు గురయ్యే అవకాశాలు గానీ అంతగా లేవని, అయితే కరోనా వైరస్‌ను వ్యాప్తిచేయడంలో చిన్నారుల పాత్ర ఏమేరకు ఉంటుందన్న విషయం ఇప్పటికీ స్పష్టంగా తేలలేదని పరిశోధకులు పేర్కొన్నారు. కరోనా వైరస్‌ల కుటుంబం చాలా పెద్దదని, జంతువులకు ఇన్ఫెక్షన్లను, వ్యాధులను కలిగించే ఈ వైరస్‌లు త్వరగా పరివర్తనం (మ్యుటేషన్) చెంది కొత్తరకం వైరస్‌లుగా మారుతాయని, ఇవి జంతువుల నుంచి మనుషులకు వ్యాపిస్తాయని వారు తెలిపారు.




## మాంసాహారులను శిక్షించేందుకే కరోనా అవతారం

### గోమూత్రమే ఔషధం: హిందూ మహాసభ


స్వామి చక్రపాణి

**న్యూఢిల్లీ:** కరోనా అనేది ఓ అవతారం లాంటిదని, మాంసాహారులను శిక్షించడానికే ఇది వచ్చిందని అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షుడు స్వామి చక్రపాణి చెప్పారు. ఈ మహాసభ ఆధ్వర్యంలో శనివారం ఢిల్లీలో గోమూత్రాన్ని తాగే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ 'మనుషులు మూగ జీవాలను చంపి తినడం వల్లే కరోనా వైరస్ వచ్చింది. మీరు ఒక జంతువును చంపినప్పుడు అది ఓ రకమైన శక్తిని సృష్టిస్తుంది. ఆ శక్తి విధ్వంసానికి కారణమవుతుంది. ఇప్పుడు కరోనా వైరస్ ప్రపంచవ్యాప్తంగా ఎందుకు విస్తరిస్తుందంటే ఇదే కారణం' అని తెలిపారు. కరోనాకు గోమూత్రం ఒక్కటే ఔషధమని అన్నారు. ప్రతి వ్యక్తి రోజు గో మూత్రాన్ని తాగితే ఎలాంటి రోగాలు రావని చక్రపాణి పేర్కొన్నారు. మరోవైపు కరోనాకు, మాంసాహారానికి లింకుపెట్టారు హర్యానా ఆరోగ్యశాఖ మంత్రి అనిల్ విజ్. మాంసాహారం వల్లనే కరోనా వంటి వైరస్‌లు జంతువుల నుంచి మానవులకు వ్యాపిస్తున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా శాకాహారులుగా మారాలని ఆయన సూచించారు.

# ఇంటిలో జాగ్రత్తలు



కరోనా బాధితులు/అనుమానితులతో సన్నిహితంగా మెలిగిన వారికి హోం క్వారంటైన్ (ఇంట్లోనే విడిగా ఉండడం) కోసం కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు జారీచేసింది. అవి..

- క్వారంటైన్ కోసం గాలి, వెలుతురు బాగా ఉన్న గదిని ఎంపిక చేసుకోవాలి. అటాచ్ బాత్‌రూమ్ ఉన్న గది అయితే ఉత్తమం. అదే గదిలో మరో కుటుంబ సభ్యుడు ఉండాల్సి వస్తే, ఆ వ్యక్తికి కనీసం మీటరు దూరంలో ఉండాలి.
- వృద్ధులు, గర్భిణులు, పిల్లలు, వ్యాధులతో బాధపడుతున్నవారికి దూరంగా ఉండాలి. ఇంట్లో కదలికలను తగ్గించాలి.
- పెండ్లి వంటి బహిరంగ కార్యక్రమాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ హాజరుకాకూడదు.
- సబ్బు లేదా శానిటైజర్ ద్వారా తరచూ చేతులను కడుక్కోవాలి.
- వంటపాత్రలు, గ్లాసులు, టవళ్లు వంటివి కుటుంబ సభ్యులతో పంచుకోకూడదు.
- మాస్క్‌ను తప్పనిసరిగా ధరించాలి. ప్రతి 6-8 గంటలకు మాస్క్‌ను మార్చాలి.
- దగ్గు, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణం సమీపంలోని వైద్య కేంద్రానికి సమాచారమివ్వాలి. లేదా 011-23978046 నంబర్‌కు కాల్‌చేసి చెప్పాలి.

### కుటుంబ సభ్యులకు సూచనలు

- క్వారంటైన్‌లో ఉన్న వ్యక్తికి కుటుంబంలోని ఒకరు మాత్రమే సపర్యలు చేయాలి.
- బాధితుడు వాడిన మాస్కులు, ఇతరత్రా వాటిని నేరుగా ముట్టుకోకూడదు.
- గదిని శుభ్రం చేసేటప్పుడు, సాయిల్డ్ లినెన్‌ను తొలిగించేటప్పుడు చేతులకు తప్పనిసరిగా గ్లవ్స్ ధరించాలి. గ్లవ్స్ తీసేసిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
- సందర్శకులను అనుమతించకూడదు.
- క్వారంటైన్ గదిలో తరచూ తాకే ప్రదేశాలను సోడియం హైడ్రోక్లోరైట్ ద్రావణంతో రోజూ శుభ్రం చేయాలి. టాయ్‌లెట్‌ను తరచూ శుభ్రంచేయాలి.
- క్వారంటైన్‌లో ఉన్న వ్యక్తి వినియోగించిన దుస్తులు, ఇతర వస్తువులను విడిగా వేరే సబ్బుతో శుభ్రం చేయాలి.

## ఇంటి నుంచే ఐరాస సిబ్బంది విధులు

**న్యూయార్క్:** అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్న ఐక్యరాజ్య సమితి(ఐరాస) ప్రధాన కార్యాలయంలోని సిబ్బంది ఇంటి నుంచే విధులు నిర్వహించనున్నారు. కరోనా నేపథ్యంలో మూడు వారాల పాటు ఇంటి నుంచే పని చేయాలని శుక్రవారం వారికి తెలిపారు. 'మీ ఆరోగ్యం, మీ సంరక్షణ నాకు ఎంతో ముఖ్యం. స్మార్ట్‌గా, జాగ్రత్తగా ఉండండి' అని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ సిబ్బందికి గురువారం ప్రత్యేక సందేశాన్ని పంపారు. ఫిలిప్పీన్స్ దౌత్యవేత్తకు వైరస్ సోకడంతో ఐరాస ప్రధాన కార్యాలయంలో తొలి కరోనా కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో కార్యాలయంలో అంతగా అవసరం లేని సిబ్బందిని ఇంటి నుంచే పని చేయాలని గుటెర్రెస్ సూచించారు.

## ఇన్ఫోసిస్ ఆఫీస్ ఖాళీ!

**బెంగళూరు:** బెంగళూరులోని తమ కార్యాలయ భవనాన్ని తాత్కాలికంగా ఖాళీ చేస్తున్నట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. ఇక్కడ విధులు నిర్వహించే ఓ ఐటీ ఉద్యోగి ఇటీవల కరోనా సోకిన వ్యక్తిని కలిసినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఐఐపీఎం భవనాన్ని శుక్రవారం ఖాళీ చేసి శనివారం శుద్ధి చేసినట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది. ఉద్యోగులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అంతర్గత సందేశంలో కోరింది. కర్ణాటకలో ఆరు కరోనా కేసులు నిర్ధారణ కాగా, ముగ్గురు ఐటీ రంగానికి చెందిన వారే. దీంతో ఐటీ ఉద్యోగులు వారం రోజులపాటు ఇంటి నుంచే విధులు నిర్వహించేలా చూడాలని ఐటీ సంస్థలకు సీఎం యెడియూరప్ప ఇటీవల సూచించారు.

# కరోనా.. విపత్తు

## కేంద్ర ప్రభుత్వం ప్రకటన

- దేశంలో 84కు చేరిన కేసులు
- పద్మ పురస్కారాల ప్రదానోత్సవం వాయిదా
- నేడు సార్క్ దేశాధినేతలతో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్



**న్యూఢిల్లీ, మార్చి 14:** భారత్‌లో చాపకింద నీరులా విస్తరిస్తున్న కరోనా మహమ్మారిని కేంద్ర ప్రభుత్వం 'విపత్తు'గా ప్రకటించింది. వైరస్ నియంత్రణకు రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ఎస్డీఆర్‌ఎఫ్) కింద నిధుల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శకాలు జారీచేసింది. కరోనాతో మృతి చెందినవారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు తొలుత ప్రకటించిన కేంద్రం.. ఆ తర్వాత కొద్ది గంటలకే ఆ నిర్ణయాన్ని ఉపసంహరిస్తూ మరో నోటిఫికేషన్ జారీచేయడం గమనార్హం. బాధితుల వైద్య ఖర్చులు భరిస్తామని తొలుత పేర్కొన్న కేంద్రం.. తర్వాతి నోటిఫికేషన్‌లో దాన్ని తొలిగించింది. అయితే వాటిని పునరుద్ధరించాలని కేరళ సీఎం పినరాయి విజయన్ ప్రధానికి లేఖ రాశారు. కాగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ భూటాన్, మయన్మార్ సరిహద్దుల్లో ప్రయాణికుల రాకపోకలపై నిషేధం విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 26, వచ్చే నెల 3న జరుగాల్సిన పద్మ అవార్డుల ప్రదానోత్సవం కరోనా కారణంగా వాయిదా పడింది. హోం క్వారెంటైన్‌కు సంబంధించి కేంద్ర హోం శాఖ రూపొందించిన మార్గదర్శకాలను ప్రధాని మోదీ శనివారం ట్వీట్ చేశారు. వాటిని చదువాలని ప్రజలకు సూచించారు. కరోనాపై ఉమ్మడి వ్యూహం రూపొందించాలని సార్క్ దేశాలకు పిలుపునిచ్చిన ప్రధాని.. ఆదివారం సాయంత్రం సార్క్ దేశాధినేతలతో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌కు నేతృత్వం వహించనున్నారు. సార్క్ దేశాలు ఏకతాటిపైకి రావడం ప్రజలకు మేలు చేకూరుస్తుందని ప్రధాని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు పాక్ కూడా అంగీకారం తెలిపింది.

### ఏడుగురు డిశ్చార్జి..

దేశంలో కరోనా కేసులు 84కు పెరిగినట్లు కేంద్ర వైద్య శాఖ వెల్లడించింది. చికిత్స అనంతరం కోలుకున్న ఏడుగురిని డిశ్చార్జి చేసినట్లు తెలిపింది. కరోనా కాటుకు దేశంలో ఇప్పటికే ఇద్దరు మృత్యువాతపడిన సంగతి తెలిసిందే. వైద్యశాఖ ప్రత్యేక కార్యదర్శి సంజీవకుమార్ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఢిల్లీలో ఆరు, కేరళ- 19, ఉత్తరప్రదేశ్-11, కర్ణాటక-6, మహారాష్ట్ర-14, లడఖ్-3, జమ్ముకశ్మీర్-2, రాజస్థాన్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పంజాబ్‌లో ఒక్కొక్కటి చొప్పున కరోనా కేసులు నమోదయ్యాయని చెప్పారు. 84 మంది బాధితుల్లో 16 మంది ఇటలీకి చెందినవారు కాగా, ఒకరు కెనడా వ్యక్తి అని తెలిపారు. కరోనా బాధితులను కలిసిన 4000 మందినిపైగా అబ్జర్వేషన్ ఉంచినట్లు చెప్పారు. ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను తీసుకుని మహన్ విమానం శనివారం అర్ధరాత్రి ముంబైలో దిగనుందని తెలిపారు. అలాగే ఇటలీలో చిక్కుకున్న భారతీయ విద్యార్థులను తీసుకొచ్చేందుకు ఎయిరిండియా విమానాన్ని మిలన్‌కు పయనమైనట్లు చెప్పారు.

### పెరుగుతున్న ఆంక్షలు

కరోనా నేపథ్యంలో ఈ నెలాఖరు వరకు విద్యాసంస్థలు, సినిమా హాళ్లు, స్విమ్మింగ్ పూల్స్, జిమ్‌లను మూసివేయాలని పంజాబ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలు నిర్ణయించాయి. కేరళ రాజధాని తిరువనంతపురంలోనూ ఈ తరహా ఆంక్షలు విధించారు. గోవాలో ఈ నెల 31 వరకు విద్యాసంస్థలు, క్యాసినోలు, పబ్‌లను మూసివేయనున్నారు. జమ్ముకశ్మీర్ యంత్రాంగం కిష్త్వార్, రాంబన్ జిల్లాల్లో నిషేధాజ్ఞలు విధించింది. ఐదుగురికి మించి గుమిగూడదని ఆదేశించింది. మరోవైపు మహారాష్ట్రలో కరోనా అనుమానిత లక్షణాలతో ఒక వ్యక్తి మృత్యువాతపడ్డారు. సౌదీ అరేబియా నుంచి ఇటీవల తిరిగి వచ్చిన 71 ఏండ్ల వృద్ధుడు బుల్దానాలోని దవాఖానలో చికిత్స పొందుతూ మరణించినట్లు అధికారులు తెలిపారు. ఆయనకు డయాబెటిస్, హైబీపీ ఉన్నట్లు చెప్పారు.



కరోనాపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి చెన్నైలో విద్యార్థులు 25వేల సబ్బులను ఉపయోగించి 'చేతులు కడుక్కోండి.. ఎక్కువ కాలం జీవించండి' అనే సందేశాన్ని రూపొందించిన దృశ్యం

### 1,50,000 దాటిన కేసులు

ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు 1,50,000 దాటాయి. 137 దేశాల్లో వైరస్ విస్తరించింది. ఇప్పటివరకు 5,764 మంది మృతిచెందగా, 1,51,760 మందికి వైరస్ సోకింది. తూర్పు ఆఫ్రికా దేశమైన రువాండాలో తొలి కరోనా కేసు నమోదైంది. ఈనెల 8న ముంబై నుంచి వెళ్లిన భారతీయ పౌరుడికి కరోనా సోకింది. స్పెయిన్‌లో శుక్రవారం ఒక్కరోజే 1500 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇరాన్‌లో కరోనాకు మరో 97 మంది బలయ్యారు. దీంతో ఆ దేశంలో మృతుల సంఖ్య 611కు పెరిగింది. డెన్మార్క్, పోలాండ్, ఉక్రెయిన్ దేశాలు విదేశీయులకు ద్వారాలు మూసివేశాయి. కెనడా తమ దేశ పార్లమెంట్‌ను 5వారాల పాటు షట్‌డౌన్ చేసింది.

## కరోనా ఎఫెక్ట్..

### ఆలయాలను మూసివేస్తాం

**వాషింగ్టన్:** కరోనా వైరస్ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ ఆలయాలను మూసివేయనున్నట్లు స్వామినారాయణ్ సంస్థ ప్రకటించింది. వైరస్ వ్యాప్తిని నిరోధించడంలో భాగంగా తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. జన సందోహ ప్రదేశాల్లో ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుందని, ఈ నేపథ్యంలో భక్తులు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఆలయాలను మూసివేయడమే ఉత్తమమని భావించామని తెలిపింది. ఆలయాలను మూసివేసినప్పటికీ సంస్థకు చెందిన వెబ్‌సైట్ ద్వారా భక్తులకు రోజూ స్వామివారి దర్శన సౌకర్యం కల్పిస్తామని వెల్లడించింది.

### ఆరెస్సెస్ సమావేశం రద్దు

**న్యూఢిల్లీ:** మూడు రోజులపాటు బెంగళూరులో జరుగనున్న తమ సంస్థ అత్యున్నత సమావేశాన్ని రద్దు చేసినట్లు ఆరెస్సెస్ తెలిపింది. శనివారం ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి సురేశ్ భయ్యాజీ మీడియాతో మాట్లాడుతూ 'సంస్థాగతంగా కీలక నిర్ణయాలు తీసుకునే అఖిల భారతీయ ప్రతినిధి సభ సమావేశాన్ని ఈ నెల 15 నుంచి 17 వరకు బెంగళూరులో నిర్వహించాలని తొలుత నిర్ణయించాం. కరోనా విస్తరిస్తుండటంతో సమావేశాన్ని రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నాం' అని తెలిపారు.

### ఈఫిల్ టవర్ బంద్

**పారిస్:** కరోనా నేపథ్యంలో ప్రపంచ అద్భుత కట్టడాల్లో ఒకటైన పారిస్‌లోని ఈఫిల్ టవర్‌ను మూసివేశారు. శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి సందర్శకులను అనుమతించడంలేదని నిర్వాహకులు తెలిపారు. పరిస్థితులు కుదుటపడగానే తిరిగి తెరుస్తామని చెప్పారు. ఫ్రాన్స్‌లో 2,800పైగా కరోనా కేసులు నమోదుకాగా వైరస్ వల్ల ఇప్పటి వరకు 61 మంది చనిపోయారు.

### భారత్‌లో వీసాల అపాయింట్‌మెంట్ నిలిపివేత

**న్యూఢిల్లీ:** కరోనా నేపథ్యంలో భారత్‌లో అన్ని రకాల వీసాల అపాయింట్‌మెంట్లను రద్దు చేసినట్లు అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది. 'ఇమ్మిగ్రెంట్ (వలసలు), నాన్‌ఇమ్మిగ్రెంట్ (వలసేతర) వీసాల అపాయింట్‌మెంట్లను ఈ నెల 16 నుంచి రద్దు చేస్తున్నాం' అని పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జాతీయ ఎమర్జెన్సీని ప్రకటిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.

# అమెరికాలో ఎమర్జెన్సీ

- కరోనా నియంత్రణకు 50 బిలియన్ల డాలర్లు
- ప్రకటించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



విలేకరులతో మాట్లాడుతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్:** కరోనా సంక్షోభం తీవ్రతరం అవుతుండడంతో అగ్రరాజ్యం అమెరికా జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. కరోనా నియంత్రణకు 50 బిలియన్ డాలర్లు వెచ్చించనున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికాలో ఇప్పటివరకు 41 మంది మృతిచెందగా, దాదాపు 2000 మంది వైరస్ బారినపడ్డారు. మొత్తం 50 రాష్ట్రాలకు గానూ 46 రాష్ట్రాలకు వైరస్ విస్తరించింది. అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం శ్వేతసౌధంలో మీడియాతో మాట్లాడుతూ.. 'కరోనా తీవ్రతరం అయ్యే ప్రమాదమున్నది. వచ్చే ఎనిమిది వారాలు అత్యంత కీలకం. ఈ రోజు అధికారికంగా జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తున్నా' అని చెప్పారు. అన్ని రాష్ట్రాలు ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్లను ఏర్పాటుచేయాలని సూచించారు. కాగా, బ్రిటన్ మినహా మిగిలిన అన్ని యూరప్ దేశాల నుంచి నెల రోజుల పాటు రాకపోకలను అమెరికా నిలిపివేసింది.

**నేను కరోనా పరీక్ష చేయించుకున్నా: ట్రంప్**

తాను కూడా కరోనా పరీక్షను శనివారం చేయించుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. అయితే ఫలితాలు రావాల్సి ఉందన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు బోల్సోనారో, ఆయన కమ్యూనికేషన్ చీఫ్ ఫాబియోతో ఫ్లోరిడాలోని రిసార్టులో ట్రంప్ భేటీ అయ్యారు. ఫాబియోకు కరోనా సోకినట్లు నిర్ధారణ కాగా, బోల్సోనారోకు నెగిటివ్‌గా వచ్చింది. దీంతో కరోనా పరీక్షలను ఎందుకు చేయించుకోలేదని ట్రంప్‌ను జర్నలిస్టులు శుక్రవారం ప్రశ్నించారు. దీంతో ఆయన.. 'నేను కరోనా పరీక్షలు చేయించుకోనని చెప్పలేదు. త్వరలో చేయించుకుంటా' అని చెప్పారు. వైద్య సూచనలకు విరుద్ధంగా శుక్రవారం కొందరితో కరచలనం చేయడంపై ట్రంప్ శనివారం వివరణ ఇచ్చారు. చాలా కాలంగా అలవడిన ఈ అలవాటును తాను మార్చుకోవాల్సి ఉందన్నారు.

**అమెరికాకు చైనా బిలియనీర్ జాక్ మా ఆపన్న హస్తం**

**బీజింగ్:** కరోనాను నిర్ధారించే సామగ్రి కొరతతో అవస్థలు పడుతున్న అమెరికాకు ఆపన్న హస్తం అందించేందుకు ఈ-కామర్స్ దిగ్గజం ఆలీబాబా సంస్థ వ్యవస్థాపకుడు, చైనా బిలియనీర్ జాక్ మా ముందుకొచ్చారు. వైరస్ నిర్ధారణ కోసం 5 లక్షల టెస్టింగ్ కిట్లు, వైరస్ నుంచి రక్షణ కోసం పది లక్షల మాస్కులను అమెరికాకు అందజేయనున్నట్టు శుక్రవారం ప్రకటించారు. ఈ విషయాన్ని ట్విట్టర్లో వెల్లడించారు. 'కరోనాపై అమెరికన్ల పోరాటానికి ఇది సాయపడుతుందని ఆశిస్తున్నా' అని పేర్కొన్నారు.

## కరోనా పడగ



### కరోనా.. డిస్కు లగానా!

#### వ్యాధి సోకకుండా ఇటలీ దేశస్థుడి వినూత్న యత్నం


డిస్కును నడుముకు తగిలించుకున్న ఇటలీ వ్యక్తి

**రోమ్:** గత కొన్ని రోజులుగా వణికిస్తున్న కరోనా బారిన పడకుండా ఉండేందుకు ఎవరికివారు తమకు తోచిన రక్షణ చర్యలు తీసుకొంటున్నారు. ఇటలీకి చెందిన ఒక వ్యక్తి చేపట్టిన చర్యలు చూస్తున్నవారికి నవ్వు తెప్పిస్తున్నది. ఈయనగారి వీడియో రోమ్‌లో వైరల్ అవుతున్నది. షాపింగ్ కోసం బయటకెళ్లినప్పుడు ఇతర వ్యక్తులెవరూ తనను తాకకుండా ఉండేందుకు మీటర్ వ్యాసార్ధంతో తయారుచేసుకొన్న పసుపురంగు డిస్కును నడుము భాగానికి తగిలించుకొన్నాడు. మార్కెట్లో తనకు కావాల్సిన వస్తువులను తీసుకోవడానికి పెద్ద కర్రలాంటిదాన్ని కూడా సిద్ధం చేసుకొన్నాడు. కరోనా వైరస్ ఉన్న వ్యక్తులు తనను తాకకుండా ఉండేందుకు, వైరస్ కలిగివున్న వ్యక్తులెవరైనా దగ్గినా తనపై తుంపిర్లు పడకుండా ఆయన ఇలాంటి డిస్కులు ఏర్పాటుచేసుకోవడాన్ని చూసినవారు 'ఔరా కరోనా..' అని ముక్కున వేలేసుకొంటు న్నారు. కరోనా కారణంగా దెబ్బతిన్న దేశాల్లో ఇటలీ ఒకటి.

## కరోనా ఎఫెక్ట్..

Google


### వెబ్‌సైట్ సాయంతో స్వీయ పరీక్ష

**శాన్‌ఫ్రాన్సిస్కో:** కరోనా వైరస్ లక్షణాలు తమలో ఉన్నాయో, లేవోనన్న విషయాన్ని సొంతగా తమంతటతామే తెలుసుకోవడానికి ఇంటర్నెట్ దిగ్గజం ఆల్ఫాబెట్(గూగుల్ మాతృసంస్థ) ఓ వెబ్‌సైట్‌ను రూపొందిస్తున్నదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. ఈ విషయాన్ని గూగుల్ కూడా ధ్రువీకరించింది. కరోనా పరీక్షలు నిర్వహించే సమీప కేంద్రాల సమాచారాన్ని కూడా యూజర్లకు వెబ్‌సైట్ తెలియజేస్తుంది.




### మార్చి 27 వరకు ఆపిల్ స్టోర్స్ బంద్

**శాన్ ఫ్రాన్సిస్కో:** కరోనా వ్యాప్తి నేపథ్యంలో అమెరికాకు చెందిన దిగ్గజ మొబైల్ కంపెనీ ఆపిల్ కీలక నిర్ణయం తీసుకున్నది. చైనా వెలుపల ఉన్న తమ దుకాణాలను మార్చి 27 వరకు మూసివేయనున్నట్టు ఆ సంస్థ సీఈవో టిమ్ కుక్ తెలిపారు. సంస్థ ఉద్యోగులు, వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌స్టోర్ అందుబాటులో ఉంటుందని చెప్పారు.



### కొంతకాలం బయోమెట్రిక్ వద్దు

**భోపాల్:** కరోనా వ్యాప్తిని అరికట్టడంలో భాగంగా మధ్యప్రదేశ్ సర్కార్ కీలక ఆదేశాల్ని జారీచేసింది. బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్(వేలి ముద్ర హాజరు విధానం)ను పాటిస్తున్న అన్ని కార్యాలయాలు ఆ పద్ధతికి తాత్కాలికంగా స్వస్తి పలకాలని శనివారం ఆదేశించింది. కరోనా వైరస్ ఉన్న ఉపరితలాన్ని ముట్టుకున్న వారికి కూడా వైరస్ సోకే అవకాశమున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నది.

# పెట్రో లాభం.. ఖజానాకు మళ్లింపు!

- పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ. 3 ఎక్సైజ్ సుంకం పెంపు
- అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ..

ఆ లాభాన్ని తన ఖాతాలో వేసుకున్న కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 14:** పెట్రోల్, డీజిల్‌పై కేంద్రప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. లీటరు పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచుతూ శనివారం ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతో కేంద్ర ఖజానాకు రూ.39,000 కోట్ల వార్షికాదాయం సమకూరే అవకాశం ఉన్నది. ప్రపంచ మార్కెట్లలో చమురు ధరలు భారీగా తగ్గాయి. దీంతో వాస్తవానికి పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గి సామాన్యులకు ఊరట లభించాలి. అయితే, అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ, పెట్రోల్, డీజిల్ ధరల్లో మార్పు ఉండకపోవచ్చు. దీనికి కారణం.. సర్దుబాటు పేరుతో తగ్గిన చమురు ధరలకు ఎక్సైజ్ సుంకం పెంపు పేరిట ప్రభుత్వం మరికొంత మొత్తాన్ని వసూలు చేయడమే. కాగా ఎక్సైజ్ సుంకం పెంపు పేరిట తగ్గిన చమురు ధరల ఫలితాన్ని సామాన్య ప్రజలకు అందకుండా ప్రభుత్వం తన ఖజానాకు మళ్లిస్తున్నదని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం తీసుకున్న తాజా ఎక్సైజ్ సుంకం పెంపుదల నిర్ణయంతో రిటైల్‌లో లభించే పెట్రోల్, డీజిల్ ధరలపై అంతగా ప్రభావం ఉండకపోయినప్పటికీ, సామాన్యులకు మరింత తక్కువ ధరకు లభించాల్సిన పెట్రోల్, డీజిల్ ఆ విధంగా లభించే అవకాశం లేదని పారిశ్రామిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు నోటిఫికేషన్ ప్రకారం.. లీటర్ పెట్రోల్‌పై స్పెషల్ ఎక్సైజ్ డ్యూటీని రూ.2 నుంచి రూ.8కి, డీజిల్‌పై రూ.4కు పెంచారు. అలాగే పెట్రోల్, డీజిల్‌పై రోడ్డు సెస్సును లీటరుకు రూ.1 పెంచారు. దీంతో ఈ సెస్సు రూ.10కి చేరింది. తాజా పెంపుతో లీటర్ పెట్రోల్‌పై మొత్తం ఎక్సైజ్ సుంకం రూ.22.98కు, డీజిల్‌పై రూ.18.83కు ఎగబాకింది.

**15 నెలల్లో తొమ్మిది సార్లు పెంపు**

అంతర్జాతీయంగా చమురు ధరలు పడిపోవడంతో నవంబర్ 2014, జనవరి 2016 మధ్య బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తొమ్మిదిసార్లు పెంచింది. ఈ 15 మాసాల వ్యవధిలో లీటరు పెట్రోల్‌పై రూ. 11.77, లీటరు డీజిల్‌పై రూ. 13.47 ఎక్సైజ్ సుంకం పెరిగింది. దీంతో 2016-17లో ప్రభుత్వ ఖజానాకు రూ. 2,42,000 కోట్ల ఆదాయం సమకూరింది. మరోవైపు, పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని పెంచడంపై కాంగ్రెస్ మండిపడింది. పెంపు పేరుతో సర్కారు సామాన్యులను లూటీ చేస్తున్నదని ఆరోపించింది.

## మహావీర్ జయంతి ఉత్సవాలు రద్దు

**ఔరంగబాద్, మార్చి 14:** దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ సంవత్సరం మహావీర్ జయంతి ఉత్సవాల్ని రద్దు చేస్తున్నట్టు మహారాష్ట్రలోని ఔరంగబాద్‌లోని జైన సంఘం శనివారం ప్రకటించింది. వేడుకల కోసం కేటాయించిన డబ్బును.. కరోనాపై పోరాడేందుకు మహారాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వనున్నట్టు తెలిపింది. మహావీర్ జయంతి ఏప్రిల్ 6వ తేదీ అయినప్పటికీ, వేడుకలు ఏప్రిల్ ఒకటో తేదీనే మొదలవుతాయని మాజీ మంత్రి, సకల్ జైన్ సమాజ్ అధ్యక్షుడు రాజేంద్ర దార్డ పీటీఐ వార్తా సంస్థతో పేర్కొన్నారు. 'మహావీర్ జయంతి ఉత్సవాల్ని రద్దు చేయాలని సకల్ జైన్ సమాజ్ నిర్ణయించింది. వేడుకల కోసం కేటాయించిన డబ్బును కరోనాపై పోరాడేందుకు మహారాష్ట్ర సర్కారుకు విరాళంగా ఇస్తాం' అని ఆయన తెలిపారు.

